Reg. No. 1118

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL. 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 18-7-1944 No 93

విడిపత్రిక అణ్ణర.

నాన్‌కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.

మోటార్లు, కాన్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్‌వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.

'ఇట్టి నిర్బంధాలకు నేను లోబడను'

యువజనుల స్వాతంత్ర్యోత్సాహాన్ని భగ్నపరచడం యుద్ధప్రయత్నాల కవసరమా?

విడుదల అనంతరం ప్రభుత్వంవారి నిర్బంధాలపై మహాత్ముని ఖండన

పంచగని, జూలై 16: విడుదలయైనమీదట కొన్ని ప్రాంతములలో మాత్రమే యుండవలెనను నియమములు విధింపబడినవారును, అప్పుడప్పుడు పోలీసుస్టేషనులకు వెళ్లి తమ ఉనికిని తెలియజేసి కొనవలెనను ఉత్తరువులకు లోనైనవారును యేమి చేయవలెనని ఒక విలేఖరి యడుగగా అందుకు సమాధానంగా మహాత్ము డీక్రింది ప్రకటన గావించిరి.



ఇట్టి నియమములన్నియు అవమానకరములని నేను భావించుచున్నాను. ఇట్టివానికి నేను లోబడను. ఐనను, చెరసాల కష్టము లనుభవింపజాలక పరిమిత స్వాతంత్ర్యము నిచ్చగించువారిని నే నెరుగుదును. వారి ప్రవర్తనము సరియైనదా కాదా యను విషయమును నేను నిర్ణయింపజాలను. ప్రతివాడు తన శక్తి సామర్థ్యముల ననుసరించి కష్టములను భరించును. కాని, అన్నిటికంటె తమ దేశ స్వాతంత్ర్యమును యెక్కువగా ప్రేమించుటతప్ప మరెట్టి అపరాధము గావింపని యువతీయువకుల ఉత్సాహమును భగ్నము చేయుట యుద్ధప్రయత్నమున కవసరమా యను ముఖ్యసమస్యను ప్రభుత్వమువారు విచారింపవలసి యున్నది.

'ఇందు దాపరికంలేదు'

కాంగ్రెస్‌పద్ధతికి పూర్తిగా అనుగుణ్యంగానేవుంది

జిన్నాకు పంపిన సూచనలపై సి. ఆర్. ప్రకటన

పంచగని, జూలై 16: "హిందూమహాసభవారి విరసవైఖరి మాట అల్లా వుంచితే, గాంధీజీ ఆశీస్సులిచ్చిన నా ప్రతిపాదనలను, దేశమంతా బాగా హర్షించిన సంగతి సంతోషకరమైన విషయం. ముస్లిములు అత్యధికసంఖ్యాకులైన ప్రాంతాలవారికి స్వయంనిర్ణయ హక్కు ఇచ్చే పద్ధతిన కాంగ్రెసు - లీగూ వచ్చిన ఏకరిప్కారం గాని హిందూ మహాసభవారికి రుచించకపోవటంలోనూ, వారు అసమ్మతి తెలపటంలోనూ, ఒక వింతగాని కొత్తగాని ఏమీలేదు." అని శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు అ. ప్రె. విలేఖరికి ఇచ్చిన ఇంటర్‌వ్యూలో సూచించి, తన ప్రతిపాదనలను సమర్థిస్తూ ఇట్లు చెప్పిరి:—

మహాసభ అడ్డు వస్తుందనే అనుకోవాలి. లీగుకు ఒప్పందమయ్యే ఏ మరతులుగాని దానికి పరిపడవు. మహాసభవారి వాదాన్ని మనం అంగీకరించామా, ప్రతిష్టంభన పోనూపోదు, బ్రిటిషు దాస్యం కలకాలమూ వుండిపోతుంది.

నా పరిష్కారం ఆమోదించటం కన్న, మనం దాస్యంలో ఇల్లాగే మ్రగ్గుతూ వుండటం, ఢిల్లీ, వైట్‌హాలులు మన సొత్తైన అవిచ్ఛిన్నంగా మొట్టుకూ వుండడం వుత్తమమా? ఇదీ ఇప్పటిప్రశ్న. ఈ పరిష్కారానికి గాని మరే పరిష్కారానికి గాని కాంగ్రెసు - లీగు కలసి వచ్చి ఏకకంఠంతో పల్కినట్లయితే కరడుగట్టిన సామ్రాజ్యవాదులైన బ్రిటిషు టోరీలైనా చివరే-భారత స్వాతంత్ర్యవాంఛను నిరోధించలేరు.

సంఖ్యలో కొంచెం హీనంగావున్నా, శక్తిసంపన్నమైన వర్గాలను బలవంతంగా ఒక సమాఖ్యలోగాని స్వతంత్ర రాష్ట్రాల కూటమిలోగాని పడవేసివుంచలేము. అల్లా వుంచజూచామా అంతర్యుద్ధాలూ, అరాచకం తప్పవు. అందుకు సిద్ధమైతే ఇక చెప్పేదిలేదు. అనుసరణక్రమం అసలు విధానాన్ని అర్థం చేసుకోవటంలోగాని గ్రహించటంలోగాని ఆటంకం గావలసిన పని లేదు. దాన్నొక వాదంగా లేవనెత్తి దాన్ని పుట్టుకొట్టటం భాగ్యంకాదు. అసలు సమస్యనూటనడిపోయేట్టు చెయ్యరాదు.

రెండు సంవత్సరాల కృషి

కొంత సానభూతితో యోచిస్తే గాని నా ప్రతిపాదనల స్వారస్యాన్ని గ్రహించటం సాధ్యంకాదు పరిష్కారానికి నా కాయశక్తులా ఎంతో ఓర్పుతో రెండేళ్లుకృషి చేశాను. గాంధి పరిపూర్ణ ఆశీస్సులను కొనిరాగలిగాను. సులువుగా మెచ్చుకొనేట్లు

1940 లీగ తీర్మానం ప్రకారం అడిగినదంతా అందులో పొందుపరచాను. అయినా జిన్నాగారు తన ఆశీస్సులను ఇవ్వటానికి యింకా ఇష్టపడటంలేదు.

ఇంకా రహస్యంగా ఇల్లా నే నెవ్వరితో రాయబారాలు సాగించేది. మీరు బాగా ఆలోచించండని జిన్నాగారికి నచ్చజెప్పజూచాను. ఏప్రిల్ 17 వ తేదీన నేను వ్రాసిన జాబులోని మరతు లిప్పుడు ప్రజల యెదుట వున్నాయి. అది వ్రాసి మూడు నెల్లయినా ఇంతవరకూ సమాధానం కనిపించదు నేను ఇస్తానన్నది 'రాజ్యం' కాదు. కాంగ్రెసుకాని, జాతీయ భారతీయులుకాని యెంత అయితే ఇవ్వగలరో అంతా అందులో వుంది. శక్తివంతమైన గాంధీజీ నైతికబలంతో గూడ

2 వ పేజీ చూడుడు

గాంధిమహాత్ముని ఆరోగ్యాభివృద్ధి

ఈ మాసాంతమువరకు పంచగనిలో నుండవచ్చును

పంచగని, జులై 16: 'ఇచ్చటవర్షములు ఎడతెగకుండ కురియుచున్నను గాంధి మహాత్ముని ఆరోగ్యములో అభివృద్ధి పొడసూపినది. యిచ్చట ఆయనకు విశ్రాంతి, మనశ్శాంతి చేకూరుచుండుటచే ఆయన పూర్వపు ఆరోగ్యము, బలము పొందుటకు పంచగని వాతావరణము అనుకూలముగా నుండునని అనుకొనుచున్నాము' అని మహాత్ముని వైద్యులలో నొకరు యునైటెడ్ ప్రెస్ ప్రతినిధితో ముచ్చటించుచు చెప్పెను.

ఇచ్చట మహాత్ముడు ఈ సెలాఖరు వరకు వుండవచ్చునని యునైటెడ్ ప్రెస్ వారు గావించిన విచారణవల్ల తెలియవచ్చినది. పంచగనిలో మహాత్ముని ఆరోగ్య మెంత అభివృద్ధియయ్యెనను విషయమును తెలిసికొన్నమీదటనే వారిముందు కార్యక్రమము నిర్ణయింపబడును తాను ఆరోగ్యము కోలుకొను యేకైకోద్దేశ్యముతో పంచగని వచ్చియుండుటచేత మహాత్ముడు స్థానిక మనిషి పాలిటీ వారి వినతిపత్రము నందుకొన నిరాకరించెను ఇచ్చటనుండగా ఆయన యెట్టి సభలలోను, పాల్గొనడని తెలియుచున్నది.

గాంధీజీ ప్రార్థనలు

గాంధీజీ ఇక్కడికి వచ్చిన తర్వాత ఇంగ్లీషులోకూడా ప్రార్థన జరుపబడెను. ఒక ఇంగ్లీషు ప్రార్థన గీతమును గాంధీజీ ప్రత్యేకంగా బాగున్నదని నిర్ణయించెను. స్త్రీలు పురుషులు సుమారు 22 మంది కలిసి యీ కీర్తనను 'టేన్ సన్' అనే ఒక అమెరికను ప్రముఖుని నాయకత్వమున చాలా శ్రావ్యంగా పాడిరి. ఈ అమెరికను ప్రముఖుడు పూర్తిగా ఖద్దరు దుస్తులను ధరించెను. పారసీ బాలిక అటుపిమ్మట కీర్తనలు పాడెను. "స్థితప్రజ్ఞ"ను గూర్చిన అధ్యాయములో నుంచి భగవద్గీత శ్లోకములు చదువబడెను. కనూ గాంధి, కుమారీ ఆశాబాన్‌జీ, నారాయణ మహాదేవదేశాయిగార్లు కురానునుండి కొన్ని భాగములను ఒప్పించిరి.

మణిలాల్ గాంధిరాక

దక్షిణాఫ్రికానుండి గాంధీజీ రెండవ కుమారుడగు మణిలాలు గాంధీగారు నేటి సాయంకాలము పంచగని చేరిరి.

బెంగాలునుంచి రాయబారవర్గము

కలకత్తా మేయరు అను ఆనందమలు పొద్దరుగారున్నూ, కలకత్తా మ్యూనిసిపలు కార్పొరేషను మేయరు అను మనోరంజన్ నియోగిగారును పంచగని కివచ్చి నేడు గాంధిమహాత్ముని సందర్శించి మాట్లాడిరి.

బెంగాలు రాష్ట్రములోని క్షామ బాధితుల సహాయార్థమై చేయబడుచున్న పనులను విశదీకరించిరి.

జిన్నాకు రాజాజీ నివేదించిన సమాధాన మరతులను గూర్చి బెంగాలు రాష్ట్రవాసులకు కలుగుచున్న అనుమానములను భయములను వివరించిరి. ఈ విషయమై గాంధీజీతో మాట్లాడుటకై బెంగాలునుంచి ఒక రాయబారవర్గము వచ్చినట్లయితే వారితో సంగతి సందర్భముల నన్నింటిని చర్చించుటకు గాంధీజీ అంగీకరించెను.

క్షామ నివారణ

పంచగని, జూలై 15:—

భారతదేశ యుద్ధానంతర ఆర్థికాభివృద్ధికై బొంబాయి వర్తకులు తయారు చేసిన 15 సంవత్సరముల ప్రణాళిక మూలంగా బెంగాలులో క్షామములు తిరిగి రాకుండా నివారించవచ్చునా యని యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి గాంధీజీని ప్రశ్నింపగా ఆయన యిట్లు చెప్పెను:—

అదంతా యుద్ధానంతర వ్యవహారం ఆ విషయాలు తదితరులను అడిగి తెలుసుకోండి.

కస్తూరిబా నిధికి 'అమృతబజార్' పత్రిక విరాళం

న్యూఢిల్లీ, జూలై 16: కస్తూరిబా నిధికి 'అమృతబజార్' 'యుగాంతర్' పత్రికల పక్షాన 5,000 రూపాయల విరాళం సమర్పించారు.

గమ్యస్థానం - ఫ్రాన్స్



గతనెల 6-వ తేదిన యూరపును నాజీ దాస్యంనుంచి విముక్తి చేయుటకు అమెరికన్ సైనికాధికారి ఐసెన్‌హోవర్ నాయకత్వంక్రింద, బ్రిటిషు అమెరికన్‌సైనికదళాలు ఫ్రెంచికోస్తాకు బయలుదేరినవి. మిత్రరాజ్యనౌకలు బ్రిటనునేపునుండి బయలుదేరుటను చూపు చిత్రము.

జిన్నాగారి గడుసుతనం

ప్రభుత్వంతోకలసి కుతంత్రం చేయుచున్నాడా?

(స్వకీయవిలేఖరి)

పంచగని, జూలై 16: రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారమునకై గాంధీజీ జేసిన ప్రకటనల విషయములోను, జిన్నాజీకి రాజాజీ తెలియజేసిన రాజీమరతుల విషయములోను పలువురు ప్రముఖులు జేసిన విమర్శలు గాంధీజీకిన్నీ రాజాజీకిన్నీ చాలా ఆశాభంగమును కలుగజేసినవి. గత వారమందు పత్రికాప్రతినిధులతో గాంధీజీ మాట్లాడుచు బ్రిటిషువారున్నూ, జిన్నా యున్నూ కలిసి ఘోరకుతంత్రి మొకటి జేయుచున్నారనిపల్కియుండెను. చాలా ఆవేశంతో యీమాట గాంధీజీ పల్కెను. బ్రిటిషు గవర్నమెంటువారు జిన్నాను తమతరపున ఉంచుకొని యీ నాటకము నంతను ఆడించుచున్నారనేసంగతి గాంధీజీకి ఇదివరకు తెలియనివిషయం కాదు. కాని యిప్పుడు జిన్నాజీ కోసిన మరతులకు కూడా గాంధీజీ తలయొగ్గి ఒడంబడినప్పటికీ, జిన్నాగారు అందుకు సంతోషించి హర్షించలేదు. ఈవిధముగా జిన్నా అడిగిన పద్ధతికి అంగీకరించినప్పటికీ హర్షించకపోవడం చూస్తే జిన్నాయున్నూ, బ్రిటిషు గవర్నమెంటున్నూ ఇంకాచాలా గడుసుతనంతో కుతంత్రం చేయుచున్నారని గాంధీజీ గ్రహించి ఆశ్చర్యపడెను. జేమరతుగా బ్రిటిషు గవర్నమెంటుకు తాను అనుకూల వర్తనుడనై సంపూర్ణ సహకారము చేసెదననీ గాంధీజీ చెప్పినప్పటికీ గాంధీజీ ఏమి చెప్పినప్పటికీ ఏమి చేసినప్పటికీ అది యంతయును కాంగ్రెసును బాధించేదనీ, గాంధీజీ ఎన్ని మరతు నియమములకు ఒప్పుకొనినప్పటికీ, బ్రిటిషు ప్రభుత్వ నాయకుడను చెప్పిన ప్రధానిని కించిత్తు కూడా చలింపజేయదు.

కాని, పైన్యంలోని అన్ని తరగతులకు గావలసిన జనాన్ని భారతజనసామాన్యము నుండి తీసికొని వచ్చేస్థితి వెదనని గాంధీజీ వాగ్దానం చేసినయెడల, దాని ధోరణి వేరుగా నుండును.

జిన్నాను సమాధానమునకు రానీయకుండా చేయుచున్న ప్రబలశక్తులు కొన్ని ఉన్నాయని రాజాజీయున్నూ గాంధీజీయున్నూ గట్టిగా నమ్ముయున్నారు గాంధీజీ స్వయంగా జిన్నాకు తన సంధి మరతులను నివేదించినప్పటికీ జిన్నా సమాధానము నకు రాదు, రాజకీయ ప్రతిష్టంభన విషయములోను, సాంఘిక సమస్యాపరిష్కార విషయములోను పరిస్థితులు దారితెన్నులేకుండా స్తంభించి పోయినవి. రాజాజీయున్నూ, గాంధీజీయున్నూ రాజకీయవేత్తలుమాత్రమే గాక, తత్వవేత్తలుకూడా అనుటచేత వారిద్దరికి మనస్తత్వం కలిసింది. ఇద్దరికీ నిరాశ అనేది లేదు.

'అధికారం గలవారిని విడవండి'

గాంధిజీ సూచన

పంచగని, జులై 15: యునైటెడ్ ప్రెస్ విలేఖరికి మహాత్మాగాంధి ఇలా తెలియజేశాడు:

"నా ధోరణి నెల్లడికావడంచేత అధికారాలకు సంతృప్తికలిగితే జైళ్లతలుపులు తీసి, నా సూచనలను విమర్శించి దానిపై అభిప్రాయ ప్రకటన జేయగల అధికారం గలిగినవారిని విడిచిపెట్టవలెను. కనీసం వారితో నన్ను సంప్రదించనీయవలెను. ముస్లిం లీగ్ కాంగ్రెసులపక్షాన ఎంతెంతసుంది జాతీయ ప్రభుత్వంలో పాల్గొనవలెనని మీనిర్ణయం? అని వేసిన ప్రశ్నకు సమాధానంగా గాంధిగారు పై విధంగా ప్రకటించారు.

స్వయంగావెళ్లి జిన్నాగారిని కలుసుకుంటారా? అని అడుగగా, జిన్నాను కలుసుకోడానికి నే నెప్పుడూ సిద్ధంగానే వున్నాను." అని గాంధిజీ అన్నారు.

బిషణ్‌పూర్ రంగంలో శత్రు సంచలనం

కాండీ, జులై 16: ఆగ్నేయ ఆసియా కమాండ్ ప్రకటన ఇల్లా చెబుతోంది:—

బిషణ్‌పూర్ చుట్టుపట్ల ఇంగోలెక్‌కాకపన్ గ్రామాలను వదలిపెట్టి ఖానా గ్రామంలో శత్రువు నిలవివున్నాడు. జలార్గవపైన ప్రాంతాల్లో శత్రువు సరంజామాను వదలి పెడుతున్నాడు. ఉఖ్రుల్ ఆగ్నేయాన వాహూవద్ద రోడ్డుబ్లాకు తీసుకొని పురోగమిస్తున్నాం. మిట్కిర్నాలో వాయవ్యాన 200 గజాలు పైగృతిన 150-200 గజాల దాకాను పురోగమనం సాగింది. సంక్రంగ్‌ను చైనా సేనలు పట్టుకున్నవి.

అ. ప్రె యుద్ధవిలేఖరి ఆలక్ సూంఫ్రీస్ ఇల్లా వ్రాస్తున్నాడు: మిట్కినా యుద్ధం ఆఖరుఘట్టాలో పడ్డది. బిషణ్‌పూర్ ప్రాంతాల శత్రువు తగ్గిపోతున్నాడు. ఇంకా దక్షిణాన నాల్గుమైళ్లలో శత్రు సంచలనం హెచ్చుగా కనిపిస్తోంది.

అమృత్‌కౌర్ విడుదల - అంత

భాగల్పూర్, జులై 15: శ్రీమతి అమృత్‌కౌర్‌గారిని విడుదలచేసి, 48 గంటలలోగా బీహార్ విడిచి వెళ్లిపోవలసిందని అధికార్లు శాసించారు.

సెయింట్‌లోకు ప్రమాదం

ఓర్నీ-ఓడాన్ నదులమధ్య జర్మన్ ఫిరంగికాల్పులు

త్వరలో లెస్సీపతనం కావచ్చు

లండన్ జూలై 16:— బ్రిటిష్ కాల్పులు, కవచదళాలు ఈరోజు తామాక్రమించుకొన్న స్థానాలను బలపరుచుకుని ఓడాన్‌రంగంలో నైరుతి, దక్షిణాభిముఖంగా పురోగమిస్తున్నవని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. రెండు దిశలనుండి పురోగమిస్తున్న మిత్రసేనలు ఈ రంగంలో బాస్‌జెన్ ఫోర్జెస్‌వద్ద సంధించినవి. జెన్ ఫోర్జెస్, కాషియోన్ స్థానాలు స్థిరంగా బ్రిటిష్‌సేనల చేతులలోనే వున్నవి.

ఓడాన్, ఒర్నీ నదులమధ్య వున్న 112, 113 నంబర్లుగల రెండుకొండల రక్షణకోసం జర్మనులు అధికంగా అదనపు బలాలను ప్రయోగిస్తున్నారు. టాంకుల సహాయంతో జరుగుతున్న శత్రు ఎదురుదాడులన్నిటినీ మిత్రసేనలు జయప్రదంగా అరికట్ట గలుగుతున్నవి. వెండీస్ అనే పట్టణంవద్ద జర్మనులు ఇప్పటికీ ప్రతిఘటిస్తున్నారు.

• 112 వ నంబరు కొండపై తమకు లభ్యమైన స్థానాలను బ్రిటిష్‌సేనలు బలపరుచుకుంటున్నవి. ఈ కొండ ఎబెర్స్కీకి సమీపంలో వున్నది. కేన్-విల్లర్స్ బాకేకి మధ్యవున్న నోయెర్స్‌పైకి మిత్రపురోగమనం సాగుతున్నది. జూలై 16 వ తేదీ మధ్యాహ్నం వెండీస్ పట్టణంపై మిత్రకవచదళాలు ముట్టడిజరిపినవి. జర్మనులు ఎదురుకాల్పులు జరిపారు. ఒక ప్రాంతంలో చాలాసేపు బాయొనెట్‌యుద్ధం, బాహాబాహి యుద్ధం జరిగినవి. ఎబ్రేక్ బాణేకు ఎగువగావున్న మిట్టభూమి ఆక్రమణమే మిత్రసేనల ప్రథమ లక్ష్యంగా కనిపిస్తున్నది. ఎబెర్స్కీకి ఒకటిన్నర మైలు దూరంలో వాయవ్యంగా వున్న ఎస్కెర్వర్ అనే కుగ్రామాన్ని బ్రిటిష్‌సేనలు పట్టుకున్నవి ఎబెర్స్కీవద్ద ఇప్పటివరకు జర్మనులతో మిత్రసేనలు ముఖాముఖి తలపడలేదు.

సెయింట్‌లో యుద్ధం

ఈశాన్యదిశనుంచి సెయింట్‌లో పైకి పురోగమిస్తున్న మిత్రసేనలు ఒక మైలు పైగా ముందంజవేసి ఎమిలీ అనే గ్రామాన్ని ఆక్రమించుచున్నవి. మిత్రసేనలు సెయింట్‌లోకు ప్రస్తుతం 1600 గజాల దూరంలో వున్నవి. సెయింట్ లో లోవున్న శత్రుసేనలపై మిత్రగామానాలు ఈరోజు విజృంభించి దాడులుసైతం జరిపినవి. టిల్లీ-ఎబెర్స్ ప్రాంతంలో బ్రెట్టెన్ విల్లెట్ అనే ఒక పల్లెకూడా మిత్రవశమైంది. ఎస్కెర్వ, గాల్రవన్, బోగీ, 113 కొండ. యివికూడా బ్రిటిషువారి వశమైనవి. 113 కొండను తిరిగి ఆక్రమించుకోవాలని రోమెల్ జరిపిన ఘోరదాడులన్నీ విఫలమైనవి. కేన్‌కు నైరుతిదిశగా పురోగమిస్తున్న మిత్రసేనను అరికట్టడానికి జర్మనులు విపరీతంగా ఫిరంగికాల్పులు సాగించారు.

లెస్సేకు ప్రమాదం

అమెరికన్‌సేనలు సెయింట్‌లో పైకి అంకుశాలు లెక్కపెట్టుకొంటూ బహునింపాదిగా పురోగమిస్తున్నవని 'సుప్రీమ్' కార్యాలయంలోని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. సెయింట్‌లోకు ప్రస్తుతం మూడుదిశలగా ప్రమాదం ఏర్పడింది. ఈ నగరంలోనుంచి జర్మనులు మిత్రసేనలపై భయంకరమైన అగ్నివర్షాన్ని కురిపిస్తున్నారు. అమెరికన్‌సేనలు సెయింట్ లెస్సె పాలిమేర్లలో చేరడంతో పెరీర్స్‌కు ప్రమాదం గంటగంటకూ ఎక్కువవుతున్నది. అమెరికన్‌లు ఇప్పుడు పెరీర్స్‌కు నాల్గున్నరమైళ్లలోవున్నారని చెప్పవచ్చు. లెస్సేపట్టణానికి తూర్పుగా అమెరికను గస్తీదళాలు 'ఆయ్' నదిని (థెర్బోర్గ్ పశ్చిమకోస్తాలో వున్నది) దాటినవని బి. బి. సి. ప్రకటన తెలుపుతున్నది. జర్మనులు 'ఆయ్' నదికి అడ్డుగా పడి తిరోగమిస్తున్నారు.

థెర్బోర్గు పశ్చిమకోస్తాలో ఉభయ

అంతర్జాతీయ ద్రవ్య మహాసభ

భారతదేశం చెల్లించవలసిన కోటా

బ్రెట్టన్‌వుడ్స్, జూలై 16 అంతర్జాతీయ ద్రవ్యనిధిని బ్యాంకును ఏర్పాటుచేయు విషయమైఅమెరికాలో బ్రెట్టన్ వుడ్సునగరమందు సమావేశమైన మహాసభవారు యీ అంతర్జాతీయ బ్యాంకుకు అధికే ఏ దేశమువారు ఎంత పైకమును సమకూర్చి యివ్వవలెనో యీ క్రిందిరీతిగా నిర్ణయించారు.

1. అమెరికా సంయుక్త రాష్ట్రాలు 2,75 కోట్ల డాలర్లు 2 ఇంగ్లాండు 130 కోట్ల డాలర్లు 3 రష్యా 120 కోట్ల డాలర్లు 4 చైనా 35 కోట్ల డాలర్లు 5. ఫ్రాన్సు 45 కోట్ల డాలర్లు 6. ఇండియా 40 కోట్ల డాలర్లు 7. బెల్జియం 22½ కోట్ల డాలర్లు 8 కెనడా 30 కోట్ల డాలర్లు 9. ఆస్ట్రేలియా 20 కోట్ల డాలర్లు 10. పోలెండు 27½ కోట్ల డాలర్లు 11. బ్రేజిలు 15 కోట్ల డాలర్లు 12. జెకోస్లోవేకియా 12½ కోట్ల డాలర్లు 13 దక్షిణాఫ్రికా 10 కోట్ల డాలర్లు. చెరశి 880కోట్ల డాలర్లు. మొట్టమొదట సంకల్పించిన మొత్తంకంటె 80 కోట్ల డాలరు మొత్తం ఎక్కువ లెక్కతేలింది. ఫ్రాన్సుకు యివ్వదగు నిర్ణయించిన మొత్తముకంటె ఎక్కువ ఉండవలెనని కోరుచున్నది.

కార్యవర్గం

ఈ నిధిని 12 గురు కార్యకర్గ సభ్యులు నిర్వహించాలి (1) అమెరికా స॥ రా॥ (2) ఇంగ్లాండు (3) రష్యా (4) చైనా (5) ఫ్రాన్సు - ఈ అయిదు రాజ్యాలకు అయిదుగురు ప్రతినిధులు డైరెక్టరులుగా ఉంటారు. దక్షిణ అమెరికా రాజ్యాల తరపున ఇద్దరు ప్రతినిధులు ఉంటారు. మిగిలిన రాజ్యాల తరపున అయిదు గురు ప్రతినిధులు డైరెక్టరులుగా ఉంటారు.

రష్యాయున్నూ ఫ్రాన్సున్నూ తమ రాజ్యాలు శత్రువులచే చాలా నాశనం చేయబడినవి గనుక తాము యివ్వవలసిన బంగారు నిధి మొత్తమును తగ్గించవలసినదిగా ఆరెండు దేశాల ప్రతినిధులును వాదించారు. కాని వారి విన్నపములు సభవారిచే నిరాకరింపబడెను.

రష్యా యివ్వవలసిన ద్రవ్యనిధి విషయమై రష్యాప్రభుత్వము అంగీకరిస్తేనే తప్ప జవాబు ఏమిన్నీ చెప్పజాలమని రష్యా ప్రతినిధి సభలో వాదించెను. అందుకు సభవారు అంగీకరించారు.

బంగారపుగనులు గల రష్యావంటి దేశములలో ఉత్పత్తియను బంగారమును(యీ నిధి ఏర్పడిన అయిదు సంవత్సరములవరకు) లెక్కలలోనికి తీసికొనకుండుటకై సభవారు అనుమతించారు.

పశ్చిమకాల్బాండాల మధ్య సంఘర్షణలు 16 వ తేదీ అంతా జరిగినవనీ, సెయింటెనీ-పెరీర్స్‌రస్తాను దక్షిణంగా మిత్రసేనలు స్వల్పంగా ముందుకు పోగలిగినవనీ, సెయింట్‌లో ఉత్తర, తూర్పు పరిసరాలలోకి తమసేన చేరిందని ఐసెన్‌హోవరు కార్యాలయప్రకటన తెలియజేస్తున్నది.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్సు.

ప్యాక్టరీ మధురరోడ్డు తిరుచినాపల్లి

కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి

పంచదార క్వాలిటి వజ్రములు

ఆభరణములు పట్టిన చిందనివి

అన్నివూళ్లలో పరాయివ్యాపారులవద్ద దొరకును

మోటారు శ్రీరాములు శెట్టి M.S. కృష్ణమూర్తి శెట్టి

N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు కాయదు

ధరల జాబితా

రకము పైజు	చంద్ర క్వాలిటి	మొదటి క్వాలిటి	రెండవ క్వాలిటి	మూడవ క్వాలిటి
పైజు 100 కి 4	190 0 0	180 0 0	174 0 0	ధాన లేదు
.. 5 to 6	160 0 0	150 0 0	144 0 0	ధాన లేదు
.. 7 to 8	130 0 0	120 0 0	114 0 0	108 0 0
.. 9 to 10	110 0 0	100 0 0	94 0 0	88 0 0
.. 11 to 20	90 0 0	80 0 0	74 0 0	68 0 0

పైజులో 5 మొదలు 6 ప. 80; 7 మొదలు 10 ప. 67, 11 మొదలు 30 ప. 55.
పెద్ద పైజు క్యాలి 1-8 ప. 5/-ప.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్సు,
129, బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.

కావలెను

అనుభవము, సామర్థ్యము గల టర్నర్లు, మోల్డర్లు, మెషినిస్టులు కావలెను. మంచిజీతములు యివ్వబడును. పూర్తి వివరాలతో వెంటనే వ్రాసికొనవలెను.

ఆంధ్ర ఇంజనీరింగ్ కంపెనీ, బెజవాడ

తెండరు

పైనమకూరు పంచాయతీలో బందరు కాలువమీద 21/1-620 మైలువద్ద ఆర్చి వంతెన (ఖరీదు రూ. 46,600/-) కట్టుటకు 1-8-44 తేదీ పగలు 12-30 గంటలవరకు టెండర్లు డిస్ట్రిక్టు యింజనీయరు గారికల్లచిలకలపూడిలో వున్నవారి ఆఫీసులో తీసుకొనబడును. ఫారములు టెండరుఫారము రు 6/-ల ప్రకారము చిలకలపూడిలో కృష్ణా డిస్ట్రిక్టు యింజనీయరు ఆఫీసు మేనేజరు వద్ద కొనగలరు.

బషీర్ అహమ్మద్,
డిస్ట్రిక్టు యింజనీయరు, కృష్ణా

బహుమతి

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 3% ఇండియా గవర్నమెంటు ప్రామిశరీనోటు నెం. M. S 76266 (సం॥ 1953-55) రు. 1000-0-0 విలువగల డిఫెన్సుబాండు నిన్నటిరోజున పోయినది. దీనిని బాండును ఎవరును కొనగూడదు. మరియు దానిని నాకు తీసుకొనియిచ్చువారలకు ఫలితమైన బహుమతి యివ్వబడును.

(సం.) దేవిశెట్టి చినసుబ్బయ్య,
నర్సారావుపేట, 14-7-44.

ప్రకటన

మదరాసు హైకోర్టులో ఒరిజినల్ సైటులో శ్రీరాజామల్రాజు రమాదేవి గారు తన మైనరుకుమారుని తరఫున శ్రీలేటరాజా మల్రాజు లక్ష్మీవెంకయ్యమ్మారావు బహద్దరువారు విల్లువ్రాసినట్లు చెప్పుచు ఆ విల్లుకు letters of administration కొరకు పిటిషను నెం. T.O S. 4 of 1944 దాఖలు చేసియున్నారు.

మేము ఆవిల్లును ఫోర్జరీఅనిన్ని, మాతల్లి గారైన శ్రీలేటు రాణీగారి భక్తములోనం డిన తిరువూరుతాలూకాలోని రేపూడి, ముచ్చినపల్లి, కొల్లమందల గ్రామములున్ను, కొవ్వూరుతాలూకాలోని గుడ్డిగూడియము, కృష్ణయపాళెము, ముంగయపాళెము గ్రామములున్ను, యితర స్థిరచరాస్తులున్ను వారత్వపుకోర్టు మాకు సంక్రమించినవనియు వాపించుచున్నాము.

గుడ్డిగూడియము, కృష్ణయపాళెము, మంగయపాళెంగ్రామములపైన పై శ్రీరాజా మల్రాజు రమాదేవమ్మగారువగైరాలు రుణములు చేయుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియవచ్చినది. శ్రీరాజామల్రాజు రమాదేవమ్మగారుగాని, శ్రీ రాజా మల్రాజు వెంకటనరసింహారావు బహద్దరువారు గాని, శ్రీరాజామల్రాజు వెంకటరామకృష్ణ కొడలరావుగారుగాని సదరు ఆస్తిపై రుణముల తీయుటకు గాని, తాకట్టుపెట్టుటకు గాని, అన్యాక్రాంతము చేయుటకుగాని ఏవిధమైన హక్కు గాని లేదు.

సదరు ఆస్తిని ఎవ్వరు కొనరుగాని, నాటిపై రుణముల నిచ్చుటగాని, తనఖా తీసుకొనుటగాని చేయగూడదని యిందు మూలముగా తెలుపుచున్నాము. అట్లుచేసిన మేము బాధ్యులము గాము.

రాజారావు రాజ్యలక్ష్మి పాపయ్యమ్మారావు
రాజామేకా అలిమేలుమంగతాయారు.
13. కెండాప్రోలు, చేపీర, కృష్ణా. 17-7-44.

కీ॥ శే॥ కాశీనాథుని
నాగేశ్వరరావుగారు
టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన
శ్రీమద్భగవద్గీత
కద్దరుతైండు పెల రూ. 2-0-0
ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

పాలసుగంధితైల్యం
బలమేహము, మేహపొడుపు, పక్షవాయు, పక్షవాతము, శీఘ్రదాన్యము మొదలగువారికి అంగీకరించబడి పత్రాయువు. 20 మి॥ బుడ్డి రు.1-12-0 విడి. అ. 9
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా,
కుడివైపు లాంచీ:—7, రేపు ముదలివిది, జాగ్రత్త,
పెట్టెబు లాకీ ఎడుకు.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆషాఢ బ॥ త్రయోదశి 1944 సం॥ జూలై 18 మంగళవారం
మీ॥ త్ర ప 10-32 మృగ ఉ 8-4 వర్జ్యం సా 4-41 మొ 6-14 కు.
బు॥ చతుర్దశి జూలై 19 బుధవారం
బు॥ చతు ప 10-31 ఆర్ద్రా ప 8.42 వర్జ్యం రా 9-18 మొ 10-58 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆషాఢ బ॥ త్రయోదశి
మంగళవారము

యుద్ధవ్యయం—భారతదేశం

ఇండియా—బర్మా సరిహద్దులయందు జరుగుచున్న సంగ్రామపు ఖర్చుల విభజనను-గురించి ఎమెరీ మంత్రి గత వారాంత్యము సకామన్సుసభయందు గావించిన ప్రకటన భారతీయుల కెంతయు ఆందోళన కల్గించుట నిశ్చయము. జపానుపై సాగింపబడు సంగ్రామముయొక్క మొత్తము వ్యయమును ఆంగ్లభారత దేశముల మధ్య ఏ విధముగ విభజింపబడునదియు తా నిపుడు చెప్పలేనని ఎమెరీగారా ప్రకటనయందు తెలియచేసిరి. కాని, భారత భూభాగమునుండి జపాను సేనల వెడలగొట్టుట కగు వ్యయము మాత్రము భారతదేశమే భరింపవలసియుండునని స్పష్టపరచిరి. సంగ్రామ ఫలితములవలని లాభ నష్టములతో నేవిధమగు సంబంధమును లేని భారతదేశముపై నీ వ్యయమును విధించుట విపరీతము. అది గాక సంగ్రామ వ్యయముల గురించి బ్రిటిషుప్రభుత్వమిదివరకు గావించుకొనిన ఒడంబడికలకును, బ్రిటిషు రాజకీయ నాయకుల ప్రకటనలకును గూడ ఇది పూర్తిగ విరుద్ధము.

భారతదేశమునందలి సైనిక వ్యయములను, యుద్ధ వ్యయములను ఎవరెంత భరింపవలెనో, 1940సంవత్సరారంభమున ఆంగ్ల-భారత ప్రభుత్వములు గావించుకొనిన ఒడంబడికయందు నిర్వచింపబడియున్నవి. ఆ యొడంబడిక క్రింద కేవలమగు స్థానిక రక్షణకును, అందుకు గావలసిన సైన్యమునకును అనవసరమగు ఖర్చుల మాత్రమే భారత ప్రభుత్వము భరింపవలెను. మిగతా సైన్యములకగు ఖర్చులను, సామ్రాజ్యమునకంతకును సంబంధించిన సంగ్రాముల కగు వ్యయములను బ్రిటిషు ప్రభుత్వము భరించుట కంగీకరించినది. అట్టి సామ్రాజ్యసంగ్రామము నందు శత్రువు, భారత సరిహద్దులపై కవిసినదెడల సామ్రాజ్యబలములు వచ్చువరకును శత్రువును నిలువరించుట మాత్రమే "స్థానిక రక్షణ" మనియు, తదుపరి సాగింపబడు సంగ్రామ భారమును బ్రిటను భరింపవలసి యున్నదనియు గూడ ఆ సమయమున స్పష్టపరుపబడెను. ఈ నిర్వచనముల ప్రకారము, అస్సాముమందును, భారత దేశ సరిహద్దులయందు ఇతర ప్రాంతములయందును జరుగుచున్న సంగ్రామము పూర్తిగా బ్రిటిషు సామ్రాజ్య యుద్ధమనుట కెట్టి సందియము నుండజాలదు. అసలీ సంగ్రామము, బ్రిటను, అమెరికా - జపానులకు పసిఫిక్ రంగములలో ప్రారంభమైనది. అచటినుండి క్రమముగ వ్యాపించి, భారతదేశ సరిహద్దుల లోనికి దొచ్చుకొని వచ్చినది. అంతియగాని ఇది స్థానికముగ ఇండియా సరిహద్దులయందు ప్రారంభమైనదిగాదు. అందుచే ఏవిధముగ చూచినను, దీనిని "స్థానికరక్షణ" యనుట కంటె బూటకమింకొకటి యుండదు.

అంతియగాదు. ఇది బ్రిటిషు సామ్రాజ్యమంతకునే గాక, మిత్ర రాజ్యములన్నిటికిని సంబంధించిన సంగ్రామముగనే ఇంతవరకును బ్రిటను, అమెరికా ప్రభుత్వములు పరిగణించుచున్నవి. అట్టి యుద్దేశముతోడనే ఈ యుద్ధనిర్వహణమును, భారత ప్రభుత్వప్రధాన సేనాని అధ్వర్యమునుండి తొలగించి, ఆసియా ఆగ్నేయ సంగ్రామరంగములలో యుద్ధ నిర్వహణకు ప్రత్యేక మొక కార్యాలయమును ఏర్పరచి హౌంట్ బేటన్ ప్రభువును ప్రధాన సేనానిగ నియమించి యుండిరి. ఆతని నాయకత్వమున బ్రిటిషు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, సేనలు మాత్రమేగాక అమెరికను బలములు గూడ ఇండియా సరిహద్దులయందు జపాను సేనలతో పోరాడుచున్నవి. ఈ సేనలకు కావలసిన సప్లయిలను అందజేయుట తప్ప భారత ప్రభుత్వమునకీ ఆసియారంగపు యుద్ధ నిర్వహణముతో నేవిధమగు సంబంధమును లేదు. అస్సాము మొదలగు, భారత సరిహద్దు ప్రాంతములయందు జరుగుచున్న సంగ్రామము కేవలము "స్థానికరక్షణ" గాదనియు జపాను- మిత్రరాజ్యసంఘర్షణయందొక భాగము మాత్రమే ననియు అనుట కంతకంటె ప్రబలమగు నిదర్శన మక్కర లేదు. అట్టిచో నీ ప్రాంతపు యుద్ధమునకగు వ్యయమును భారతదేశము భరింపవలె ననుట కంటె విపరీత ముండదు. భారత దేశమిదివరకే ఈ సంగ్రామమునకు లక్షలకొలది సైనికులు తయారుచేసి సమర్పించినది. మిత్ర రాజ్యసౌకర్యములకొరకనల్పమగు కష్టనష్టముల భరించి అపారమగు త్యాగము లొనర్చెను. దానితో తృప్తినందక ఇంకను ఈ సంగ్రామ ఖర్చులను గూడ భారతదేశముపై బలవంతముగ విధించుటకు బ్రిటిషు నాయకులు గావించు ప్రయత్నముల భారతీయులు తీవ్రముగ ప్రతిఘటించక తప్పదు.

కురైల్సు దీవులపై దండయాత్ర

అమెరికనులు జరిపెదరని జపాను భయము

లండన్, జూలై 16: కురైల్సు దీవులపై అమెరికను దండయాత్ర జరగవచ్చునని జర్మను న్యూస్ ఏజన్సీ టోకియో విలేఖరి నేడు జోస్యము చెప్పెను. ఈ ద్వీపసమూహము జపానుకు ఈశాన్యంగా ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలో నున్నది.

టోకియో సైనికవర్గములు చెప్పినదాని నుల్లేఖించుచు ఆతడిట్లు చెప్పెను:— మే మాసము లగాయతు ఈ ప్రాంతముల నావరించియున్న దట్టప్రభాగ ముచు నాధారము చేసికొని అమెరికనులు ద్వీపముపై హెచ్చుగా విమానదాడులు సాగించిరి. ఈదాడులు దండయాత్రకు మార్గము చక్కజేయునపని టోకియోలో భావించుచున్నారు. జపాను ఉత్తరప్రాంతమును విమానదాడులల్లనున్నున్న చేయుటయు, ఆప్రాంతమునకు పదఫరాలేమియు పోకుండా చేయుటకు జలాంతర్గాములనుపయోగించుటయు అమెరికావారి ఆశయమైయున్నది. ఈ ఆశయమును తేలికగా త్రోసివేసి వీలులేదని నేను టోకియోలో చెప్పితి.

రెక్కలబాంబులు

లండను, జూలై 17: సోమవారం వేసవజామున జర్మనులు కొన్ని రెక్కల బాంబులను లండను ప్రాంతం మీదికి దక్షిణ కాంటీలు మీదికి పంపారు. ఆస్తి ప్రాణనష్టము జరిగినట్లు తెలుపబడుతోంది. రాయిటరు.

గ్రోడ్నో ఆక్రమణ

నీమెన్ దుర్గశ్రేణిని రక్షించుకొనేందుకు నాజీల ప్రయత్నం

లండన్ జూలై 16 : జర్మనులు నిన్నరాత్రి గ్రోడ్నోను ఖాళీ చేశారని జర్మన్ వార్తాసంఘం యీవాళ ఉదయం ప్రకటించినది. రష్యనులు ఈ నగరాన్ని ఆక్రమించుకొనినట్లు స్టాలిను ఉత్తరువు తెలుపుచున్నది.

ఈ పట్టణం తూర్పుప్రష్యా సరిహద్దుకు 45 మైళ్ల దూరములో నున్నది. మధ్య పోలెండుకు వెళ్లే ముఖ్య రైలురోడ్డుమార్గాలకు యిది కూడలిస్థలమై యున్నది. సోవియటుసేనలు పందొమ్మిదోజులుగా యీ పట్టణంమీద దెబ్బతీసినవి. దాన్ని నాజీలు ఖాళీచేయకముందే కొందరు సైనికులు పట్టణంలో ప్రవేశించారు. గాని నాజీలు వారిని బయటికి నెట్టివేశారని జర్మన్ వార్తాసంఘం తెలియజేసెను. ఈగ్రోడ్నో పట్టణం రష్యన్ బాల్టిక్ రంగానికి దక్షిణ రంగానికి మధ్యగాకీలకస్థానములో కలదు. వార్సాకు రక్షణగా నుండిన మూడుదుర్గ పట్టణాలలో గ్రోడ్నో ఒకటియుండెను. నీమెన్ నదిగట్టున కౌనాస్ నుండి 85 మైళ్ల దూరమున యున్నది. వార్సా, విల్నా, లెనిన్‌గ్రాడ్ రైలేవేలో యిదొక ముఖ్యమైన రైలేవేజంక్షను.

గ్రోడ్నో ఆక్రమణ

గ్రోడ్నోను రష్యనులు పట్టుకొన్నారని మార్షలు స్టాలిన్ ఉత్తరవు ప్రకటిస్తోంది.

రష్యన్ దాడిని ఆపుటకు ప్రయత్నం

మాస్కో, జూలై 16 : కడు ఉద్వేగముతో సాగుచున్న రష్యను దాడిని ఆపేనిమిత్తం జర్మనులు యెక్కువ సంఖ్య టాంకులను విచ్చిన్నమైపోవుచున్న నీమెన్ రక్షణశ్రేణికి జర్మనీనుండి చేరవేశారు. కొత్త టాంకులు రావడంతో యుద్ధతీవ్రత చాలా హెచ్చింది. జర్మనీకి చెందని కడపటి రాజ్యభాగం మీదికి విజృంభించుటకు సిద్ధంగా నుండే ప్రబల రష్యన్ వాహినులను అడ్డుటకు జర్మనులు తుది ప్రయత్నంచేయ దెంచినట్లు దోచుచున్నది. ఈరంగంలో ఆయత్తమైయున్న సోవియటుదళాలు, పన్నెండు, కీవు ప్రదేశాలలో పోరాడిన దళాలకంటె ప్రశస్తమైనవని ఇజ్వెస్టియా పత్రిక చెలుపుతోంది.

కోనిగ్సుబర్గులోని పరిశ్రమలను నాజీలు ఖాళీచేస్తున్నారు

తూర్పు ప్రష్యాయందలి కోనిగ్సుబర్గు నుండి పరిశ్రమలను వ్యాపార సంస్థలను జర్మనులు ఖాళీచేస్తున్నారని మాస్కో రేడియో శనివారంరాత్రి దెలిపెను. ఎర్ర సైన్యానికి జర్మనుల సైన్యానికి మధ్యగల ప్రదేశము త్వరగా తగ్గిపోతోంది.

జర్మను ప్రకటన

ఆదివారంనాటి జర్మన్ ప్రకటన యీలా దెలుపుతోంది. డ్వినాకు ఉత్తరాన రష్యన్లు చొచ్చుకొనివచ్చిన స్థలంలో తీవ్ర సంఘర్షణలు ఘాసుతోంది.

బెరేజా ఆక్రమణ

సోనింకద్వ బెరేజా కాట్జు జాస్కాయను రష్యనులు ఆక్రమించారు. ఇది బ్రెస్టులిటాస్కు ప్రాంతాన బకముఖ్యజిల్లా కేంద్రము. పింస్కు ప్రాంతాన జానో ఫెలీహానీలను కూడా సోవియట్లు పట్టుకొన్నారు.

లింగ్ లింగ్‌పై దాడికి చైనా సన్నాహాలు

హునానులో జపానుదాడి ఫలితం యింకా తేలలేదు

చుంకింగు, జూలై 9: (విమాన టపాద్వారా) హునాన్‌రంగంలో చైనావారు జపానువారిపై తిరుగుదాడి సాగించి దెబ్బతీస్తున్నారనే సమాచారం యిక్కడ ప్రజలలో కొంత ఉత్సాహం కలిగించెను. హెంగ్యాంగును ఆక్రమించాలని హునానులో జపానువారు సాగించినదాడిని ఎదుర్కొనుటకు కావలసినంత బలము చైనావారికి లేదని గ్రహించి చైనావారు పక్కవాటుగా శత్రువుపై దెబ్బతీస్తూ వాడిపరిస్థితి ఉపద్రవకరమగునట్లు చేస్తున్నారు. చైనావారు శత్రుసేనలను హునాన్‌నుండి తరిమివేసి ఘాంగ్లా మున్నగు ముఖ్యనగరాలను పట్టుకోగల్గినచో చైనాప్రజలధృతి పెంపొందవచ్చును. అట్టి తరి జపానుమీద భవిష్యత్ తిరుగుదాడులు చైనాలో ఒకమంచి ప్రబలస్థావరం ఏర్పడును. హునానులో జపానుదాడి భగ్నమైపోయెనని యింత త్వరలో చెప్పటానికి సాధ్యంకాదు. ఆ విజృంభణ పర్యవసానం యిక 10 రోజులలో తేలవచ్చును. జపానువారు బహుశా మళ్లీ తమసైన్యాలను తిరిగి సమకూర్చుకొని దెబ్బతీయుటకు యత్నించవచ్చు. ఇప్పటికిమాత్రం హునానులో జపాను ఉద్దేశ్యం నెరవేరలేదు. కాని వారు అపార నష్టాలకుమాత్రం గురి అయినారు.

లంగ్ లింగ్‌పై చైనీయుల దాడి

లంగ్ లింగ్‌పై పెద్దపెట్టున దాడిసాగించుటకు చైనావారు సన్నాహాలకు పూర్తి చేశారని యిపుడాపట్టణానికి 3 దిశలనుండి చైనాసేనలు దెబ్బతీస్తున్నాయని శనివారం చైనాయుద్ధకార్యాలయ ప్రకటన దెలిపెను హెంగ్యాంగును ఆక్రమించుటానికి జపానువారు జరిపిన యత్నంలో 14 వేలకు పైగా శత్రుసైనికులు చంపబడిరని యిక్కడ అధికారికత్వ ప్రకటింపబడెను.

రాయిటర్

విమానపు ఇంజన్ల మరమ్మత్ కార్ఖానా

బెంగాలులో నిర్మాణం

కలకత్తా, జూలై 16: చైనా-బర్మా-ఇండియా రంగంలో (బంగాళంలో) ఒక పెద్దపెద్ద బ్రహ్మాండమైన విమానయంత్ర మరమ్మత్ కార్ఖానా ఒకటి అమెరికనులచే నిర్మింపబడి మునుపటివలె యింజన్లను రిపేర్లకై అమెరికా పంపనక్కరలేదు.

కాంగ్రెసు వాదుల విడుదల

లక్నో, జూలై 16: యు. పి. జైళ్లలో నుంచి 24 గురు కాంగ్రెసువాదులను విడిపించారు.

అరెజ్జో అష్టమసేన కైవశం

ఫ్లారెన్సు దక్షిణాన జర్మను దుర్గం

లండను, జూలై 16 : అష్టమసేన యీదినం అరెజ్జోను ఆక్రమించుకొన్నది. ఈ పట్టణం ఇటలీలో జర్మనుల గాతిక్ దుర్గశ్రేణికి ముఖద్వారమునూ రహదారుల కీలకస్థానమునూ అయియున్నది. అది ఫ్లారెన్సుకు 40 మైళ్లు యీశాన్యంగా రోమునకు ఫ్లారెన్సు రైలేవేమార్గాన కలదు. అరెజ్జోను ఆక్రమించినందువల్ల మిత్రసేనలు అగ్నేయాయకు అయిదుమైళ్లు నువ్వాయి. అక్కడి ప్రదేశం టాంకుల యుద్ధానికి అనుగుణ్యమైనది.

పెసియోలీ, అరెజ్జోలవద్ద తీవ్రపోరాటం సాగినట్లును, తుదకు తమసేనలు కొత్త స్థలాలను ఉపసంహరించినట్లును జర్మన్ ప్రకటన తెలిపినది.

లిగ్నానోపై ఆక్రమణ

శత్రువు పట్టుదలతో ప్రతిఘటించినప్పటికి అష్టమసేన మాంటేలిగ్నానోను ఆక్రమించుకొన్నట్లు నే టి మిత్రకార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. లిగ్నానోపట్టణం అరెజ్జోకు దక్షిణభాగములో నున్నది.

ఫ్రాన్సిబాన్సీ తూర్పున కాప్టెలినా పట్టణాన్ని మిత్రసేనలు ఆక్రమించాయి.

రాయిటర్

ఆంధ్రపత్రిక రచయితల మహాసభ

రాజమహేంద్రవరంలో సమావేశం

రాజమహేంద్రవరం, జూలై 16: ఆంధ్రపత్రికా ప్రచురణం నేడుదయం ఆరంభమైనది. అయ్యంకి వెంకటరమణయ్యగారు ప్రారంభోత్సవం జరిపిరి. దైనిక, మాస, పక్ష, వార, ద్వైవార పత్రికలు 200 ప్రదర్శింపబడినవి. ఆంధ్రదేశము దలి పత్రికా రచయితలు అనేకులు సభకు వచ్చిరి.

ఆకస్మికంగా ఆనారోగ్యం తటస్థించినందువల్ల పత్రికా రచయితలసభ అధ్యక్షులు శ్రీ కోటారాజు రామారావుగారు సభకు హాజరు కాలేకపోయిరి. వీరరామకృష్ణయ్యగారు (రాజమహేంద్రవరవాస్తవ్యులు) అధ్యక్షోపన్యాసాన్ని పఠించి పనిచేయవలసిన పద్ధతి (మచిలీపట్నం) అధ్యక్షపదవి నలంకరించి, కార్యక్రమము నడిపించారు.

శ్రీ జోన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు (నెన్నపురి) సభకు ప్రారంభించారు. (స్వ వి.)

సి. ఆర్. ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

దాన్ని ఆయనకిస్తానన్నాను. అంతకంటె ఇంకేం చెయ్యగలను? గాంధీగారికిమల్లేనే చిన్నాగారు దాన్ని ఆమోదించి ఆఫీస్సు ఇచ్చివుంటే చాలాయేది. తన ఆఫీస్సు లిచ్చి కార్యసంఘంవారు ఒప్పకుంటే సరేనంటే చాలు.

చిన్నాగారి ఆఫీస్సులేకుండా కార్యసంఘంవారు అధికారయుతంగా ఆఫీసు విస్తారముచేసి అందులో రహస్యం ఏమీ లేదు. ఇక ఈవిషయాన్ని బహిరంగం చెయ్యాలి. ప్రజాభిప్రాయాన్ని గమనించి కార్యసంఘంవారు యోచించేట్లు చెయ్యటం ఉత్తమమార్గంగా గోచరించింది. చిన్నాగారి ఇష్టంలేకుండా, కార్యసంఘంవారి ఎదుట వుంచేసి, అల్లా వారితోనేయ్యటం, ప్రజలకు ధర్మంకాదు. అసలు ఆ స్కీముకు సరిగ్గా న్యాయంచేసినట్లు కాదు.

మర్మం ఏమీ లేదు

తీరుకు దీనిని వప్పగింతలు చెయ్యటంలో నేనేదోమర్మం చేస్తున్నానని కొందరంటున్నారు. ఇది చాలా అన్యాయం. మరతు లేదో కళ్లకు గట్టినట్లు ముత్యాల్లా కనిపిస్తూంటే ఏదో దాపరికం పెట్టుకొని, నేను గడించబోయే డేమిటో? వాటిని రెండు పెద్ద సంస్థలు ఆమోదించాలి. తేబాతోనేయ్యాలి.

ప్రజానిర్ణయములో ఆ మర్మం అంతా వున్నదంటే అది దురభిప్రాయాలకు దారి చెయ్యటం అవుతుంది. నా కెన్నడూ దాపరికం లేదు. ఇప్పుడు అంత కన్నా లేదు. నేను నిజంగా మనసారాకృషిచేస్తున్నాను.

మొదటనుంచీ విడిగా నే వుంటాను, లేదా తరవాత విడిపోవటం, లేక ఇరు పక్షాలకు ఇష్టమైన పరతులపై మళ్లీ కలియటం, ఈ హక్కులు వుండాలి. అల్లా అని విభజనకు నేను కుతూహలపడుతున్నానని కోరారు. ఏంచేసినా వారిఇష్టంప్రకారము చేసుకోవచ్చునని ముస్లిం ప్రాంతి ప్రజలకు తెలియాలని నాభావం. దీన్ని 'మర్మం' అనటం వుచితానుచితజ్ఞత లేక మాటల ప్రయోగించటమే అవుతుంది. గాంధీగారు అసలుసర్వాగ్రాలోచించలేదనీ ఆయన మనసారా ఆమోదించలేదనీ అనే వాళ్లుకూడా లేకపోలేదు. అది చాలా ఖండింపతగినది.

ప్రపంచంలో సాధారణంగా విడిపోవాలనకోవటంకన్న కలసివుండా లనకోవటం సహజం. పెద్ద ప్రభుత్వాల్లో కలసిరావటం అవిధంగా బలం కూర్చుకోవటం స్పష్టంగా కనిపిస్తూనేవుంది. కాని ఇల్లాంటి విషయాన్ని ప్రజా నిర్ణయానికి వదిలెయ్యాలి. నా పరిష్కారంలో ఈ ఏర్పాటు చేశాను. అది స్వయంనిర్ణయ సూత్రానికి విరుద్ధమవటం ఇప్పుడున్న అవిశ్వాసాన్ని పెంపొందించటమే. అంటే ప్రతిష్టంభనను స్థిరం చెయ్యటమే. అంటే బ్రిటిషు కోలువును సుప్రతిష్ఠిత మొనర్చటమే.

సర్ సప్రూగారు విషయాన్ని గ్రహించారు. సెటిల్వాడ్, చంద్రావర్కారులకు బోధపడలేదు అంతర్జాతీయ వ్యవహారాల్లో ఐక్యభారతవర్గం బలీయంగా పనిచెయ్యవచ్చునన్నమాట సత్యమే. కజ్జాలాడుకుంటూ, బ్రిటిషు ఏలుబడిలో వుండే ఇండియా, 'ఇది ఇండియా' అని పరంలో చూస్తూ మురుసుకోవటానికే తప్ప ఇంకేదుకైనా పనికొస్తుందా?

ప్రజానిర్ణయవేళ ముస్లిం ఓట్లను కొనటానికి మీకోశపుట్ర వున్నదని డా॥ అంబేద్కర్ చెప్పటం వింతగా వుంది. ఇల్లాంటి అసత్యాన్ని ఏ మనాలో నాకు నోరు రావటం లేదు. తమరంత ప్రియమైన విషయంలో తమ ఓటర్లగతి లీను చూచుకోకపోలేదు. కార్యసంఘంవారి ఎరికలేకుండా నాప్రతిపాదనల కాగితాన్ని లిఖించండుకు కొందరు గాంధీగారిని దూషుబట్టుకున్నారు. గాంధీగారు ఆయనమట్టుకే ఆమోదించానీ యావస్తు కాంగ్రెసు భారం ఈసందర్భంలో తనపై వహించలేదని విన్నవిస్తున్నాను. ఆ వైతికబలు ఎంతదైనా కావచ్చు. మహాసభి వారనుకున్నట్టు ఈస్కీము లేకపోవచ్చు. కాంగ్రెసు పునః పునః చెబుతూన్న పద్ధతికి ఇది పూర్తిగా అనుగుణంగానే వుంది.

రాజాజీ మదరాసు ప్రయాణం

రాజాజీ రేపు సోమవారం సాయంకాలం పందగనినుండి బయలుదేరి మదరాసుకు పోవుచున్నారు.

శ్యాంప్రసాద ముఖర్జీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 17: రాజాజీ సూచనల తాత్పర్యం, ఇప్పటికంటె దేశవిభజనను అంగీకరించి, ఇప్పటి రాష్ట్రాలను (పంజాబ్, బెంగాల్) ముక్కలు ముక్కలు చేయుటానికి సిద్ధంకావడం అని శ్రీ శ్యామప్రసాదముఖర్జీగారు నేడు ప్రకటించారు. 'అన్నా జేలాంఖర్తీ సంతృప్తి పొందడానికిగా చేసినపని యిది' అని ఆయన వ్యాఖ్యానించారు.

రాయలసీమ నుద్యోగారి వ్యాఖ్య

కర్నూలు, జూలై 16: రాజాజీ సూచనలను తృణీకరించి, చిన్నాయన పెత్తిన పాలుపోకడను శ్రీ రాయలసీమ నుద్యోగారు (యం. యల్. ఎ.) ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు.

కేసరి తెలుగుపాఠశాల

1, 2, 3 ఫారముల ప్రారంభం

విద్యాశాఖ డైరెక్టరు అనుమతి

చెన్నపురి, జూలై 17: రాయపేట కేసరి తెలుగు పాఠశాలలో పద్దు, నెకండు, థర్డు ఫారముల ప్రారంభించుటకు మద్రాసు విద్యాశాఖ డైరెక్టరు అనుమతించినూ నేడు స్కూలు అధికారులకు ఉత్తరువుల నందజేసిరి.

ఈ సందర్భంలో అనివార్యములైన కారణములవల్ల ఇంతవరకు జరిగిన ఆలస్యమును పాటించక పాఠశాలలో విద్యార్థులు చేరవలెనని కోరగా కేసరి పాఠశాల కార్యదర్శి శ్రీ ఎం. విశేషాచలపతిగారు తెలియజేస్తున్నారు.

హరిజనులు సంస్కృతం నేర్చుకోవాలి

మదరాసు, జూలై 17: ఆదిఆంధ్ర యువజనసంఘపక్ష కృష్ణాంపేటలో నిన్నసాయంకాలం కె. రాజయ్యగారి అధ్యక్షతను జరిగెను. కార్యదర్శి ఎస్. ఎ. రాఘవులుగారు సంఘ చర్యలను వివరించిరి. ప్రొఫెసరు డి. ఎస్. శర్మగారు సంఘమును అభినందించుచు, హరిజనులు సంస్కృతము గూడ నేర్చుకోవాలనియు, అపుడే హిందూమతవిజ్ఞానము వారికి బాగుగ బోధపడగలదనియు చెప్పిరి. అధ్యక్షులు తమ ఉపన్యాసమునందు గాంధిగారి నాయకత్వమున అస్పృశ్యత పూర్తిగ తొలగిపోగలదనియు, జాతిభేదాలు పోవుననియు చెప్పిరి. విద్యార్థులకు బహుమతులుపంచిరి. కె. సంజీవకామతుగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

సెనెటు నామినేషన్లు

పట్టభద్రుల స్థానానికి సెనెటుకు ఎన్నిక సందర్భంలో నామినేషన్లగూర్చి 18-7-44 గెజెటులో ప్రకటన జరుగును. జూలై 29 తేదీ సాయంత్రం 4 గంటల లోపున నిర్ణీత ఫారములో నామినేషను పేపర్లు రిజిష్టర్డు పోస్టుద్వారాగాని ప్రత్యక్షంగాగాని వార్తాహరం ద్వారాగాని తనకు పంపవలెనని గుంటూరునుంచి ఆంధ్రవిశ్వ విద్యాలయ రిజిష్ట్రారు వ్రాస్తున్నారు.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, జూలై 17: కర్నూలు జె. పి. హుయ్యాబరుగారు, మదరాసు సర్జను జనరలుగ నేడు చార్జు తీసుకున్నారు.

జి. సీతారామశాస్త్రిగారు గుంటూరు జిల్లా వ్యవసాయశాఖాధికారిగ నియమింపబడిరి.

ఎస్. సుందరంగారు, అసిస్టెంటు కాటను స్పెషలిస్టుగ నిరుప్పయంచు నియమింపబడిరి.

సి. పి స్కాట్టుగారు నర్సపట్నం సబుకలక్టరు హోము డిపార్టుమెంటు అండరు సెక్రటరీగా నియమింపబడిరి. ఆర్. ఇ. ఇజారుగారు నర్సపట్నం సబుకలక్టరుగ నియమింపబడిరి.

1944-45 లో ప్రతిభధరలు

కనీస-గరిష్ట ప్రమాణాల నిర్ణయం

బొంబయి, జూలై 15: 1944-45 సం.న అమలునకు గుండవలసిన ప్రతి కనీస-గరిష్ట ధరలను నిర్ణయించు విషయమై ప్రభుత్వమువారు కొంతకాలముగ నాలోచించుచుండిరి. అన్ని విషయములను కూలంకషముగా నాలోచించినపిదప ఈ క్రింది కనీస గరిష్టధరలను నిర్ణయించిరి.

మేలురకం (బ్రోచ్) జిలా ప్రత్తికాలు రూ 350-550, సూర్తి రూ 445-645, పంజాబు అమెరికన్ రూ 370-570, కంబోడియా రూ 450-650 కరుంగనీ రు 390-5-0 లు. ఇటులనే యితరరకములకుగూడ నిర్ణయింపబడును. యివి బొంబాయి గిడ్డంగులందు ధరలుగ నందును. కనీస గరిష్ట ధరలస వ్యత్యాసము రు 200 లుండును. కొన్నిరకముల కనీసధరల నిర్ణయము లేదు.

ప్రతిధరలు పైగోష్ట ధరలు దాటునట్లుండును. ప్రభుత్వమువారు సదరు రేటులను సరకు "క్విశిమను" చేసి మిల్లు యజమానుల కిప్పించెదరు.

నోయెల్ కవర్డు మోటారుకు ప్రమాదము

బొంబాయి, జూలై 17: బొంబాయిలో కొండగోజు లుండుటకు గాను దేశీ రెంచిన ప్రతిమనటకు నును నాటకరచయిత యగు నోయెల్ కవర్డుగారి మోటారును నేడు ప్రమాదము సంభవించెను. దీనికాండ్రీ-పు జిల్లా చుండిన ఆయనమోటారు చప్పాపిదారెక్కి గోడకు కొట్టుకొని చెడిపోయెను. అదృష్టవశమున కవర్డుగారు తప్పించుకొనిరి.

ఆంధ్ర

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక 'ప్రెగ్నాల్' సీసాలో 7 మోతాదులుండును. వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

18-7-44 Telegram Address:— "DOVE MARK" ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.

పావురంమార్కు వజ్రములు



నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.

కోరినవారికి క్యాటలాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,
మరాపు వ్యాపారము,
బిగ్ బజారు, :: తిరుచినాపల్లి.

రోగానంతరము స్వస్థతకు ఎట్లు?

ప్రమాదకరమగు రుగ్మత గాని, శస్త్రచికిత్స (ఆపరేషను) గాని పొందిన తర్వాత, పూర్వబలమును తిరిగి తెచ్చుకొనుట బహుకష్టసాధ్యము. మీ కీసందర్భంలో సహాయము చేయుగలిగిన దొక్కటియే – మంచి పోషణనిచ్చు ఆహారము. కాని, చాలమందికి కాలాంత బలహీనముగానుండునో జీర్ణకోశమంత బలహీనముగా నుండును. ఆహారము కనబడినను, తలపునకు వచ్చినను మీకు ఆసహ్యించుకొందురు.

డాక్టర్లు స్వస్థపడుచున్న రోగికి హార్లిక్సు నిచ్చి అనేకపర్యాయములు ఈపరిస్థితులనుండి రక్షించెదరు. హార్లిక్సు జీర్ణకోశమునకు శ్రమ కల్పించని ఆహారము. దాని హృద్యమైన సువాసన నన్నగిలిన ఆకలిని యథాప్రకారము జేయును. శరీరబల పునర్నిర్మాణమునకు కలయుపదార్థములన్నియు హార్లిక్సునందుండుటచే అది పరిపూర్ణమైన సరియగు ఆహారము. హార్లిక్సు అమేయమైన బలమును శక్తిని వారి రక్తనాళములలోనికి పంపుటచే వేనకు వేలజనులు శీఘ్ర స్వాస్థ్యమును పొందిరి. నేడే మీ స్టోరునుండి హార్లిక్సును తెచ్చుకొనుడు.

హార్లిక్స్ స్వాస్థ్యమును వేగిరపరచును.

H. 4141

వేదీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీభాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి గారి రచిరచించినారు. దళసరికాగితాలు. కాలికో బైండు. రు. 6-0-0 ముందే పంపి రైలుస్టేషన్ పేరు తెలుపువారికి భక్తులు మేమే ఫరించి పుస్తక మంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, ఆంధ్రదేశము.

మా మద్రాసు బ్రాంచి అడ్రెసులో మార్పును గమనింపుడు.

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు: లాహోర్.

విశ్వాసమును పురిగొల్పు అంకెలు

1943 లో క్రొత్త వ్యాపారము 2 కోట్ల 20 లక్షలకు పైగా.

(గత సాలులోకంటె దాదాపు ఒకకోటి హెచ్చింది.)

అమలులో నున్న వ్యాపారం 10-1/4 కోట్లు పైగా
మొత్తం ఆస్తులు ,, 2-1/2 ,,
జీవిత ఫండ్ ,, 2-1/3 ,,

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.

మా ఎక్స్‌పాన్షన్ స్కీము గురించి వివరాలు తెలుసుకోండి.

సి. ఆర్. కేసన్, ఎం. ఏ., బ్రాంచి మేనేజరు:

లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
4/105, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

తురుమెళ్ల, జూలై 14: ముప్పది సంవత్సరముల నుంచి విద్యాభ్యాసయందు కృషిచేసి రిటైర్ అయిన బోర్డు హైస్కూల్ హెడ్మాష్టరు యం. వనమయ్యగారి గౌరవార్థము, వారిష్టానే వచ్చిన వారిశిష్యులు గౌరవనీయులైన కె. ప్రకాశరామయ్యగారి గౌరవార్థము లేనీటివిందు జరుపబడెను. ఇరువురను పుష్పమాలాలంకృతులజేసి, పలువురు ఉపాధ్యాయులు వారిని శ్లాఘించిరి. సభ జయప్రదముగ జరిగెను.

బాపట్ల, జూలై 13: మెట్టూరువల్లుగవర్నమెంటు నిర్ణయించిన శీలింగులేటుకంటె ఎక్కువధరకు అమ్మినందున చీరాల వాస్తవ్యులు పడిశెట్టి రామచంద్రరావు, పూటూరి పెంకటస్వామి అను వర్తకులకు ఒంగోలు అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు గారు 200 రూపాయలు జరిమానాగాని లేక 2 మాసములు కఠినశిక్షగాని విధించిరి.

పామర్రు, జూలై 13: 13 వ తేదీన విద్యార్థి కాంగ్రెసు సాధారణ సభ్యుల సమావేశము జరుపబడెను. ఈ సమావేశమునకు జి. అమ్మేశ్వరరావుగారు అధ్యక్షత వహించిరి.

శ్రీయుత తమ్మారెడ్డి బసవపూర్ణ సంద్రరావుగారు ప్రధానకార్యదర్శిగను, చెన్నుపాటి కాశీవిశ్వనాథరావుగారు సంయుక్త కార్యదర్శిగను, బొమ్మారెడ్డి అప్పిరెడ్డిగారు కోశాధికారిగను, ఎన్నుకోబడిరి.

భీమవరం, జూలై 11: ఈ గ్రామంలో కిర్సనాయిలు కూరలవ్యాపారస్తులు రామాయణపు రామన్న అనేవారి యిల్లును పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారైన జి. నాగేశ్వరరావుగారు సోదాచేయగా రు. 140 చిల్లర దొరకినది. సదరు చిల్లరను స్వాధీనము చేసికొని ముద్దాయిని డిఫెన్సు చట్టము క్రింద అరెస్టుచేయగా సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు గారు జామీనుపై విడుదలచేసినారు.

మదనపల్లి, జూలై 15: మదనపల్లి కళాశాల విద్యార్థిసంఘముల కార్యవర్గములకు నిన్నటిదినం జరిగిన ఎన్నికల్లో ఈ క్రింది వారు ఎన్నుకోబడిరి:

కళాశాల యూనియన్:

అధ్యక్షుడు: ప్రొ. ఇ. యస్. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి: శ్రీ టి. యస్. కృష్ణారెడ్డిగార్లు.

ఆంధ్రసారస్వత పరిషత్:

అధ్యక్షుడు: విద్వాన్ దర్భా వేంకట కృష్ణమూర్తిగారు, కార్యదర్శి: టి. జి. కృష్ణమూర్తిగారు.

నాత్ర ఆర్థికశాస్త్ర సంఘము:

అధ్యక్షుడు: ప్రొ. పి. యస్. చారిగారు, కార్యదర్శి: 1. శ్రీ కోదండపాణిగారు, 2. శ్రీ బి. రామకృష్ణగారు.

సైన్స సంఘము:

అధ్యక్షుడు: ప్రొ. బి. రామరావుగారు, కార్యదర్శి: జి. మధుసూదన్‌గారు.

నాటక సంఘము:

అధ్యక్షుడు: ప్రొ. బి. లక్ష్మణరావుగారు, కార్యదర్శి: యల్. బి. పూజార్‌గారు.

మదనపల్లి, జూలై 13: మదనపల్లి కళాశాల ఆఫీసులో జూను 30 తేదీ నాటి రాత్రి రు 4000 లు చోరీ అయిన సందర్భములో అరెస్టుచేయబడి స్థానిక సబ్‌జైలులో రిమాండునం నుంచబడిన కాలేజీ హెడ్ క్లార్కును జామీనుపై విడుదలజేసినారు. పోలీసులు ఛార్జిషీటు దాఖలు జేసేవరకు ఇతడు మదనపల్లి డివిజను రిజిస్ట్రారు పరిహద్దులకు ఆవల వుండవలెనని జామీనులో షరతు వున్నది.

తిరుపతి, జూలై 15: దేవస్థాన ఉద్యోగస్తులసంఘంవారు ఈ దినము, మదరాసు విడుదలైన ఖైదీల సహాయసంఘ సహాయార్థము, 'రామదాసు' అను నాటకమును తెలుగున ప్రదర్శించిరి. జిల్లాకలెక్టరు శ్రీ కరమసుల్లాగారు, దేవస్థాన కమిషనరు దివా॥ శ్రీ హరిరావునాయుడుగారు వచ్చియుండిరి. రామదాసు పాత్రధారి శ్రీ నాగేశంగారు, కబీర్ పాత్రధారి శ్రీ గోవిందయ్యగారు తమ పాత్రలను చక్కగా నిర్వహించిరి.

కడప, జూలై 13: నిన్నటిదినము సాయంకాలము, ముద్దుకృష్ణా నాటకశాలలో ఏర్పాటుచేయబడిన దర్బారులో కడపజిల్లా కలెక్టరుగారైన శ్రీ యస్. కె. చెట్టూర్. ఐ. సి. యస్. గారు కడపజిల్లా విద్యాధికారియైన మిస్టర్ యస్. యం. ఇస్మాయిల్ సాహెబ్ బహదూర్ గారికి ఖాన్ సాహెబ్ పతకమును, బాడ్జీబిళ్ళను ఒడిగి గౌరవించిరి:—

భీమవరం కాంగ్రెసువాది అరెస్టు

భీమవరం, జూలై 11: నీరవాపురం పోలీసువారిచే భీమవరం మ్యాజిస్ట్రేటుగారి అరెస్టుచేయబడిన కాంగ్రెసువాదులు శ్రీ పెద్దాడ రామచంద్రరావుగారిపైన భీమవరం సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు కోర్టులో డిఫెన్సు చట్టక్రింద కేసు పెట్టినారు. రామచంద్రరావుగారికి జామీనుకు దరఖాస్తు చేయగా తాత్కాలికంగా బైలు ఇచ్చుటకు నిరాకరించినారు. కేసు విచారణను 18 వ తేదీకి వాయిదా వేసినారు.

ఏలూరు ప్రతిభా అమెచ్యూర్స్ నాటక మండలి వార్షికోత్సవము

(మా విలేఖరుల వద్దనుండి)

ఏలూరు, జూలై 12: ఈ పురమందు పేరెన్నిక గన్న ప్రతిభా అమెచ్యూర్స్ నాటక సంఘమువారి వార్షికోత్సవము నేడు సాయంకాలము హిందూ యువజన సంఘ భవనమున, ఉయ్యూరు కుమారరాజావారైన శ్రీ రంగయ్యప్పారావు జమీందారుగారి అధ్యక్షతను జరిగెను.

కార్యదర్శి శ్రీ నండూరి రామకృష్ణారావు ఈసంస్థ గతసంవత్సరము గావించిన కార్యక్రమమును దెల్పుచు ఏలూరులో 9 సంవత్సరములక్రింద హిందీప్రేమీమండలి పేరిట, హిందీ నాటకప్రదర్శనముల ప్రారంభించిన ఈమండలివారు తమ హిందీనాటకప్రదర్శనములవలన, అంతర్ రాష్ట్రీయ హిందీ నాటకపోటీలలోనూ, ఆంధ్రనాటక కళాపరిషత్తువారివలనను, అనేక ప్రశంసలనందిరనిరి. ఆంధ్ర చరిత్రయందలి మహోజ్వల ఘట్టమును నొకదానిని హిందీలో నాటకముగ వ్రాయించి, దానిని, ఉత్తర హిందూస్థానమందు ప్రదర్శించి, అచట కూడ ఆంగ్లుల ప్రతిభను ప్రచారము చేయుట ఈ సమాజమువారి సంకల్పమనియు దెల్పిరి.

అనంతరము, శ్రీ ఉయ్యూరు కుమారరాజావారు, ప్రతిభా అమెచ్యూర్స్‌కు ప్రాణమైన శ్రీ పండిట్ రావుగారిని ప్రశంసించుచు వారు తమ యావత్కాలము ఈ అమెచ్యూర్ నాటకసంఘమునకే వినియోగించుచూ, నాటకకళకు హిందీకి కూడ అమితమైన సేవ చేయుచున్నారనిరి.

ఈసంఘము తరఫున నాటకములలో పాల్గొనుచూ, దీనికి ప్రోత్సాహ సహాయములనిచ్చుచున్నవారందరకుఖద్దరుశాలువ లొసంగబడి సన్మానింపబడిరి. వీరిలో శ్రీయుతులు వారణాసిపద్మనాభం, బి. ఏ. బి. యల్. శ్రీ పాన్షీ శ్రీనివాసరావు, బి. ఏ. బి. ఎల్. శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, (యం. రా. హిందీ ప్రచార సంఘ కార్యదర్శి) శ్రీ పసల సూర్యచంద్రరావు, శ్రీ గరికిపాటి జోగయ్యశర్మ, శ్రీ బండారు వెంకటేశ్వరరావు, శ్రీ జి. మార్కండేయులు, శ్రీ బి. వి. సింగరాచార్యులు, శ్రీ వడ్డమాని నరసింహమున్నగువారు గలరు. వీరుకాక మండలియందు స్త్రీపాత్రధారిణులైన శ్రీమతి చిట్టిరాజు, కుమారి శేషులకు రజతపాత్రలు బహూకరింపబడెను.

రాత్రి మండలివారు హిందీలో "చంద్రగుప్త" నాటకమును ప్రదర్శించిరి.

విశ్వబ్రాహ్మణసంఘసమావేశము

సర్వారావుపేట, జూలై 14:

స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘమువారు శ్రీ చౌడా కోటయ్యగారి అధ్యక్షతక్రింద గడచిన బుధవారమునాడు తూనిశెట్టి లక్ష్మయ్యగారి పత్రములో సమావేశమై యీ పట్టణమునుండి మిలిటరీ సర్వీసులో ప్రవేశించి పనిచేయుచున్న శ్రీ ముల్లేటి వెంకట్రావుగారి గౌరవార్థం అల్పాహార విందొసర్చిరి. అధ్యక్షులవారును, చిలకలపూడి అప్పారావుమొదలగువారు శ్రీ కట్రావుగారి సుగుణగణములనుగురించి మాట్లాడి మరియు తమ సంఘ వీర విద్యార్థులకు ధన సహాయము చేయుమని కోరిరి.

ధర్మవరంలో గవర్నరుగారి కార్యక్రమం

ధర్మవరము, జూలై 13: ఈ నెల 23 వ తేదీ వుదయము మద్రాసు గవర్నరు సర్. ఆర్థర్ హోప్‌గారు సతీయుక్తులై యీ పురమునకు విచ్చేస్తారు. తాలూకాకచేరి భవనమున బహిరంగసభ జరుగుననియు, నందు వీరుపన్యసించెదరనియు తెలిసినది. యూనియన్ బోర్డువారు సన్మానపత్ర మొసగెదరు. లేడీ ఆర్థర్ హోప్‌గారు లోకల్ ఫండు ఆస్పత్రిని సందర్శింతురు. దాదాపు 11 గంటల ప్రాంతమున వారీయూరు విడిచి అనంతపురము వెళ్లెదరు.

ధర్మవరంలో వర్షాలు

ధర్మవరం, జూలై 13: బాదాపు నెలదినములనుండి సూర్యరశ్మి యపురూపమైనది. దినదినము వాన కొంచెముగనో గొప్పగనో పడుచునేయున్నది. కాని పల్లపుసేద్యమునకు మెరక సేద్యమునకుగూడ తేడపి లేకున్నది. ఇట్లే యింకనున్నచో భూములు సాగుచేయుట కనువగు మంచికాలము తప్పిపోవును. ఇచటకు పశ్చిమ దక్షిణ ప్రాంతములలో వానలు చాల తక్కువ. చెఱువులకు నీరు రాలేదు. కాని దినదినము పడుతుంపరలవలన భూములలో పెట్టిన రాగి పైరు చెడిపోవుచున్నది వర్షపాత పెట్టుటకు తగినసీరు లేదు. ఇట్లుభయద్రష్ట్రవ్యమగు నరిసించుచున్నది.

కదిరితాలూకాలో కలరా

ధర్మవరం, జూలై 14: కదిరితాలూకా దక్షిణ ప్రాంతమునందు కొన్ని గ్రామములలో కలరా ప్రారంభించినది. అందుకై యీ యూరినుండి స్పెషల్ డ్యూటీపై యొక వాక్సినేటరు పంపబడియున్నాడు. అక్కడక్కడ చెలుపులకు కొత్తగా నీరు వచ్చినందున ఆరంభముననే యీ వ్యాధి నరికట్టుటకు జాగ్రత్తపడుట మంచిదని ఆరోగ్యధికారి తెలుపుచున్నాడు.

కడప జిల్లాలో ఆహారసమస్య అధికారుల ప్రయత్నాలు

జిల్లాకలెక్టరు ప్రకటన

(మా విలేఖరుల వద్దనుండి)

కడప, జూలై 14:—"కొన్ని విపరీత పరిస్థితులవల్ల ఒకొక్కప్పుడు లోనుగా లెక్కించి వేయబడిన అంచనాలకు అంతరాయములు కలిగినను, ఎంతవరకు సాధ్యమగునో అంతవరకు ఈ జిల్లాలో ఆహారసమస్య సంతృప్తికరముగా ఉండుటకై సర్వప్రయత్నములు చేయబడుచున్నవి." అని కడపజిల్లా కలెక్టరుగారైన శ్రీ యస్. కె. చెట్టూరుగారు దర్బారుసందర్భములో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రజలను హెచ్చరించుచూ చెప్పిరి. రేషనింగు ప్రారంభదశలో, చాల అనారోగ్యకరమైన బియ్యము దినుమతికొబడినందున ప్రజలలో ఆందోళన తీట కనపడజొచ్చెను. అనారోగ్యకరమగు బియ్యమును ప్రజలకుబట్వాడాచేయకుండ రేషనింగు డిపోలనుండి తొలగించు అధికారము ఇప్పుడు జిల్లాకలెక్టరుకు ఇవ్వబడినది. ఈ సంవత్సరము ఆహారసమస్య సంతృప్తికరముగా ఉండవచ్చునని ఆశాజనకమగు సూచనలు కనబడుచున్నవి. కొన్నివిభాగములను వదలు, జిల్లాలో పలుప్రదేశములలో ప్రోగుచేసిన ఈ సంవత్సరాంతేములో కలుగబోవు కష్టకాలములో ఉపయోగించుటకు అన్నిప్రయత్నములు చేయబడుచున్నవి. ఆస్ట్రేలియా గోధుమలు ప్రజల ఉపయోగార్థమై ఇప్పుడు విస్తారముగా విడుదల చేయబడినవి. రేషనింగు ఆవరణములో ఎవరు ఇష్టపడుదురో వారికి బియ్యమునకు బదులుగా గోధుమలు ఇవ్వబడునని కలెక్టరుగారు చెప్పిరి.

కర్టైలవిషయమై జిల్లాకలెక్టరుగారు మాటలాడుచూ, కడపకర్టైలను సమృద్ధిగా కలిగి ఉన్నందున, స్థానిక ప్రజలకు ఉపయోగార్థము సప్లయిచేయబడు కర్టైలు పోగా సంవత్సరమునకు 24000 టన్నుల కర్టైలు చెన్నపట్టణమునకు ఎగుమతిచేయబడు ననిరి.

నర్సాపురం చేనేత పారిశ్రామికుల అగచాట్లు

నరసాపురం, జూలై 14: నరసాపురం చేనేత పారిశ్రామికుల సంఘ కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నాడు:—

ప్రస్తుతం మా నర్సాపురం గ్రామమునందు నూలు నెం. 60, 40 లు సరఫరా కానందున సుమారు 50 మగ్గములు మూలబడి యున్నవి. మా తాలూకాకు నూలు సరఫరా కేంద్రమైన పాలకొల్లులో నూలు బ్లాక్ మార్కెటులో అమ్ముచున్నందున పారిశ్రామికులకు నూలు దొరకుట లేదు. ప్రభుత్వమువారు వెంటనె కలుగజేసుకొని బ్లాక్ మార్కెటును అరికట్టి నూలు సక్రమముగా సరఫరా చేయనియెడల, వారము పదిరోజులలో మిగిలిన మగ్గములన్నియు కూడా మూలబడిపోయి చేనేత పారిశ్రామికులందరు నిరుద్యోగులగుదురు.

కాకినాడ వర్తకులకు జరిమానా

కాకినాడ, జూలై 11: తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంటు ఖాన్ సాహెబు అబ్దుల్ సత్తార్ సాహెబుగారు నిన్నటిరోజున కొంగనిల్వల కొంగలాఖాల నిషేధ ఆర్డినెన్సుక్రింద కాకినాడ వర్తకులు శ్రీ వెనుగూడి వేంకటరత్నంగారికి రు 700 ల జరిమానా, యిచ్చనిచో 4 మాసములు కఠినశిక్షను విధించుచు తీర్పు చెప్పిరి. వీరివద్ద పట్టుకొన్న సబ్బులు, పాళీలు, పేకలు ప్రభుత్వాని కప్పగించేసిరి.

తూ॥ గోదావరిజిల్లా కళావంతుల సంఘమువారి ప్రచారము

అమలాపురం, జూలై 12: కళావంతుల సంఘములోని మైనరుబాలికలను పడుపువృత్తికి ఆహుతి కాకుండగా విధిగా వివాహములు చేయుట, నీతికి హేయమైనటువంటివన్ని, స్త్రీజాతికి కళంకమైనటువంటివన్ని భోగం మేళములు మాన్పించుట, యందుకు సమ్మతింపనివారిని సంఘబహిష్కరణము చేయుట మొదలయిన కట్టుబాట్లు చేయుచూ పై సంఘమువారు పర్యటనము చేయుచున్నారు. యీ తాలూకాలో కళావంతులుయున్న గ్రామములన్నియు తిరిగి, ఉపసంఘము లేర్పరచి వాటిని యీ అమలాపురములోని తాలూకా సంఘమునకు స్వీకృతము చేయబడెను. పై సంఘమువారు పర్యటన ఫలితముగా 15 భోగం మేళములున్నూ, రమారమి 75 మంది బాలికలున్నూ యీ హీనవృత్తినుండి తొలగింపబడిరి.

చోడవరంలో జీవకారుణ్య ప్రచారం

చోడవరం, జూలై 14: విశాఖపట్టణము జిల్లా చోడవరము గ్రామములో 13-7-44 తేదీన జరిగిన మరిపెమ్మి జాతరలో ఎనుపోతులబలిచోడవర ప్రేమ సమాజమువారిచే, పురజనులసహాయముతో ఆపుచేయబడెను పై జాతరలో ఏవిధమగు జంతువులు హత్యచేయబడలేదు. ఫలపుష్పములతో ఆ జీవతకు పూజ గావింపబడెను.



ముద్దులొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును బడయజాలని కోమ్ప అన్ని, ముద్దులొలుకు ముఖారవిందము.

పేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే సిద్ధమైన సబ్బు. పేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజూ మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసనల్

కలకత్తా కెమికల్

CONTROLLED PRICES OF CIGARETTES

సిగరెట్లకు కంట్రోలుధరలు

1939 సం॥పు మద్రాసు పొగాకుచట్టము రద్దుచేయబడినది. గనుక పొగ పీల్చువారు నిలువచేయుటను అధికలాభములను పొందుటను నివారించ ఆర్డినెన్సు (హోర్డింగ్ అండ్ ప్రాఫిటీరింగ్ ప్రివన్షను ఆర్డినెన్సు) క్రింద నిర్ణయించిన గరిష్ట చిల్లరధరలకు మించి వెల్లించకూడదు.

ప్రభుత్వముచే నిర్ణయింపబడిన గరిష్ట చిల్లరధర లీక్రింద తెలుపబడినవి:—

		రు.	అ.	పై
క్లేయర్స్ బాచెలర్	50-కి	1	6	0
,, వర్జీనియా	50 ,,			
విల్స్ నేవీకట్	50 ,,	1	4	0
అమెరికన్ క్లబ్	20 ,,	0	10	0
క్లేయర్స్ బాచెలర్	10 ,,	0	4	6
,, వర్జీనియా	10 ,,	0	4	0
విల్స్ నేవీకట్	10 ,,			
సిజర్స్	10 ,,	0	3	6
వాకింగ్ షా	10 ,,			
హానీడ్యూ	10 ,,	0	2	6
ఎలిఫెంటు	10 ,,			
జేర్సీ స్పెషల్స్	10 ,,	0	1	3
అబ్దుల్లా	10 ,,			
దకరా	10 ,,	0	1	0
జాన్	10 ,,			

ఎక్కువ చెల్లించవద్దు

ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

ISSUED BY

THE IMPERIAL TOBACCO CO. OF INDIA LTD.

CP-15

మదరాసు ధరలు

మదరాసు, జూలై 17

వేరుశెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్కువోస్తాగిడ్డంగులు) క్రొత్తరకం పెనిసిలమ్ డిలక్సు 75-0-0 75 10-0 వేరుశెనగనూనె (ఇంగ్లీషు కాంకి 570 పౌండు గంధి) 1 కి చెక్కురకం పెట్టుటకు ఎక్కువెండ్ పేర్పు అక్కు రోపకా 169-0-0 170-0-0 పెంకాయనూనె 38 పౌండుగలదన్ను 1 కి 18-8-0 కొబ్బరి రాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొబ్బరిరి 95-0-0 105-0-0: ఆముగడం (బుల్ గనెలరి) ఎక్కువెల్లరు వర్ ఇంగ్లీషు కాంకి 570 పౌండుగంధి 11 వ రకం 200-0-0

వత్కెర: కాప్పురు 46-0-9. 49-2 9

బంగారు, వెండి: నవరసు 1 కి (చిల్లరధర) 51-12-0 పెద్దబంగారు తులం 75-12-0: నీపువెండి తులము 100 కి (రెడి) 135-8-0 తులంవెండి 1 కి 1-6-0.

పేర్పుటాక్సు, ప్రత్యేకం.

మదరాసు నూలుధరలు: మధురమిల్లులు.

నెం. 12½ కంట్రోలిడు ..		స్టాకులేదు
నెం. 20 ఆర్. టి. ..		,,
నెం. 20½ కోర్ ..		13-14-0
నెం. 40 కామన్	10 పౌ॥ పు.	20-0-0
నెం. 40 కోమసుంబర ..		20-0-0
నెం. 60 కాట్సర్	5-పౌ	18-7-6
నెం. 80 ఇతర రకాలు ..		25-8-0

జర్మనీపై మిత్రవిమానదాడి

లండన్, జూలై 16: పెద్దరకపు అమెరికను బాంబర్లు దాదాపు వేయి నేడు జర్మనీయందలి మ్యూనిచ్ సన్నపరిశ్రమలలో దాడులు జరిపెనని అధికారిక కిత్యా ప్రకటన చెబుచున్నది. (యునైటెడ్)

వెల్లమార్కు డైమండ్ వర్క్స్

చెన్నై వజ్రములు

ఉన్నతమైన తయారింపు.

యిన్ వెంటర్స్:

చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,

పెద్దబజారు, తిరుచినాపల్లి.

ఒకే రకమైన

తుపాకి లోహము

నెం. 1:-గట్టిబలంతోకూడిన మంచిలోహము, ఆక్సైడ్, అసాయకరములగు మాలిన్యములు లేవని గ్యారంటీ చేయబడినది. పంపులు, స్టీమ్ పైప్లులకు, బేరింగ్స్ మొదలైన వాని పోతలకు మంచిది.

రకం. 2-శక్తియుతమగు లక్షణాలతో తేలికగా ఊరు లోహము. హైడ్రోస్టాటిక్ ప్రెజర్‌కు నిలచుటకు తగిన పోతలకు మంచిది.

వ్యాపారపు రకం. 3.-మామూలు పోతలకు తుపాకి లోహము. అందరికి తెలిసిన మామూలురకము, మార్కెటురకం మిశ్రమ లోహము. ప్రతి పని నేరవేరుటకు కావలసిన లోహ మిశ్రమములను సప్లయి చేస్తాము.

ఇడ్డీలుగాను, భాగము పోతపోసి గాని దొరకును.

K BRAND

'కే' బ్రాండ్ మిశ్రమములు

మిగతా 'కా' బ్రాండ్ మిశ్రమములు ఇత్తడి, రాగి, తుత్తునాగం, పైపు లోహము, ఒరుసుకు పోనటువంటి లోహము దీని క్రిందకే వచ్చును.

పై ప్రచురింపబడిన లోహ మిశ్రమములు కోరిన పంపబడును.

కమని మెటల్ రిఫైనరీ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.,

జయపూర్.

(జయపూరు స్టేటులో స్థాపింపబడినది)

బి. బి. సి. ఐ. రైల్వే. నెం.7

Descriptive folder on any of the above alloys will be supplied on request, to Bombay office, Devkaran Nanjee Building, Elphinstone Circle, Fort, Bombay Tel. No. 30586

సుగంధాదిలేహ్యం

నవామేహము, మేహపొడలు, దద్రులు, దురద, చిడుము మొదలగు సమస్త నవామేహములను హరించి రక్తమును శుభ్రపరచును. 20 తు॥ డబ్బీ రూ. 1/12/-. పోస్టేజి అ. 12. మూ 150 రకముల ఔషధముల ప్రభావములను తెలుపు క్యాటలాగు ఉచితము.

చరకాశ్రమము

92, పట్నంబజారు :: గుంటూరు.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స; క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

స్వస్తికా బ్రాండ్ బండ్లటైరులు

టోంగా టైరు బ్బరు

ఖడ్గ మృగచర్మమంత గట్టిగా వుండి, టెన్సిల్ బాలత తేలికగా నుండును.

వాటితో మీ టోంగా మెత్తగా నడచును.

అవి చాలకాలంగా దివ్యంగా పనిచేయును. ఖరీదు చౌక.

మీ టోంగా బండి పైభాగమునకు యీ బ్రాండ్ టైరును అమర్చుకొనుడు.

గరుకుసేలమీదను, మెత్తని సేలమీదను సమంగా నడచును.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్సు:

బసంత్ గోకేల్ అండ్ కో

గాంధినగర్, బెంగుళూరు సిటీ.

కృష్ణామండల విద్యానిధి

నూతన కార్యవర్గం ఎన్నిక

బెజవాడ జూలై 12: శ్రీకృష్ణామండల విద్యానిధియొక్క వార్షిక సమావేశము 10-7-44 తేదీ నాయంకాలము బెజవాడలో నిధియొక్క కార్యస్థానంలో జరుపబడెను. రావుబహదూర్ శ్రీ ఆలపాటి కుటుంబరావుగారు అధ్యక్షత వహించిరి.

1. గడచిన 1944-45 సం॥కు మొత్తం 77 బీదవిద్యార్థులకు సగముజీతము చొప్పున నెలకు రూ 1728-8-0 చొప్పున విద్యార్థి వేతనములు మంజూరు చేయబడెను.

2. రాగల పత్రికమునకు క్రిందపేర్కొనబడినవారు పాలకవర్గముగా నెన్నుకొనబడిరి.

1. అధ్యక్షులు శ్రీ బచ్చు వేంకటేశ్వర్లుగారు, బెజవాడ. 2. ఉపాధ్యక్షులు శ్రీ కాజాసుబ్బారావుగారు మైలవరం. 3. శ్రీ మదన్ లాల్ లీకోట్యాగారు బెజవాడ 4 కార్యదర్శి శ్రీ రేబాల శేషయ్యగారు కోనాయపాలెం. 5. కోశాధిపతి: శ్రీ రావుబహదూర్ ఆలపాటి కుటుంబరావుగారు బెజవాడ 6. సభ్యులు: శ్రీ చింతల పూడి రంగనాయకులుగారు నందిగామ, 7. శ్రీదేవత ఆనందముగారు నందిగామ, 8 శ్రీస్వామి వెంకటరత్నంగారు జగ్గయ్యపేట, 9 శ్రీ పబ్బతి రామసుబ్రహ్మణ్యగారు చింతలపాడు, 10-శ్రీ పల్లెల్ల కేశవయ్యగారు పెనుగంచిప్రోలు, 11 శ్రీ పులిపాటి మల్లయ్యగారు తిరువూరు.

చేనేత పారిశ్రామికుల విరాళము

ఉరవకొండ, జూలై 13: ఉరవకొండ చేనేత పారిశ్రామికుల సొసైటీ మెంబర్లు, యూనియనువారు సంఘమునుండి తమకు రావలసిన బోనస్సు ఖండు సుమారు రు 950/- కి॥ శే॥ జి. వి. రమణగారి స్మారక చిహ్నముగా నిర్మింపబోవు హరిజన వసతి భవనమునకు విరాళముగా యిచ్చుటకు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

కి॥ శే॥ పతంగి వెంకోజి

శ్రీకాళహస్తి జూలై 12: మహారాష్ట్ర కుటుంబమునకు జెందిన పతంగి వెంకోజిగారు 40, 50, సం॥రములు, బట్టలవర్తకము స్థానికముగా జేసి సాంఘిక, రాజకీయ సేవజేసి 70 సం॥రములు వయసున సోమవారము అకస్మాత్తుగా కాలమందు పరమపదించిరి వీరికి 3 కుమారులు.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.

కేటలాగు, సలహా ఉచితము.

రాజాస్నో

మొటిమలు రేకుందాచేసి ముఖలావణ్యము పెంపొందింపును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడును చల్లదనము చేయుచును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

లక్ష్మణరాయ వర్ధంతి

బెజవాడలో గొప్పసభ

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, జూలై 14:—నిన్న సాయంకాలము స్థానిక రామమోహన లైబ్రరీ హాలునందు కొమర్రాజు లక్ష్మణరాయ వర్ధంతి, శ్రీ బెజవాడగోపాలరెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగెను. సభకు చాలమంది పెద్దలు, సాహిత్యవేత్తలు, పండితులు, కవులు వచ్చిరి. ఆ భ్యుదయరచయితల సంఘ కార్యదర్శి పిచ్చయ్యగారు కొమర్రాజు లక్ష్మణరావుగారి భాషాబాలతను, వివిధశాస్త్రములందు వారికున్న పాండిత్యమును నిర్దేశించిరి. ఆంధ్రభాషకు లక్ష్మణరావుగారు చేసిన సేవ అపారమనియూ, ఆంధ్రులెల్లరు వారి సాహిత్యసేవకు కృతజ్ఞులై వుండవలెననియూ చెప్పి గోపాలరెడ్డిగారిని సభ కధ్యక్షత వహించవలసినదిగా కోరిరి.

శ్రీ గోపాలరెడ్డిగారి ప్రసంగం

గోపాలరెడ్డిగారు అధ్యక్షతపీఠ మలంకరించుచూ తానీ ఆధ్యక్షపదవి కనర్హుడనని యూ, లక్ష్మణరావుగారి స్నేహితులు చాలమంది యుండగా తనకీ గౌరవము తగదనియూ చెప్పిరి.

బందరు జాతీయకళాశాలయందు గోపాలరెడ్డిగారు చదువుచున్నప్పుడు వారి గురువుగారైన శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు లక్ష్మణరావుగారిని గురించి వారి బహుశాస్త్ర విశ్వాసమునుగురించి చెప్పుచుండెడివారనియూ అంతేకాని వారని తానెప్పుడును చూచియుండలేదనియు చెప్పిరి.

ఆంధ్రులందు తమవారిని తాము గౌరవించుట కెలియదనియూ, వీరపూజ తెలుగువారికు లేదేయని చెప్పవలెననియూ చెప్పిరి.

ఈమధ్యనే అభ్యుదయరచయిత సంఘమువారు శ్రీ కందుకూరి వీరేశలింగకర్ధంతి ఆంధ్రరాష్ట్రమం దన్ని ప్రాంతములందును జరిపి మార్గదర్శకులైరనియూ, వీరేశలింగంగారు రాజమండ్రివాసులైనమా తెలుగుదేశమంతకును సన్నిహితులు, పూజ్యులుగాన రాజమండ్రివాసులేగాక తెలుగువారందరును వారి వర్ధంతి జరుపుట ముదావహమనియూ, అట్లే అన్ని జిల్లాలవారు, అన్ని ప్రాంతముల వారు తెలుగుదేశమం దుర్భలించినమహామహులను స్మరించి, మాండలిక, ప్రాంతీయ విభేదములు లేక వర్ధంత్యుత్సవములు జరిపి మన పూర్వులకు వీరపూజ చేయవలెనని చెప్పిరి. లక్ష్మణరావుగారి పాండిత్య ప్రతిభ సర్వతోముఖమనియూ, వారు తలపెట్టిన విజ్ఞానసర్వస్వము మహోత్కృష్టమైనపని యనియూ, అది పూర్తిచేయవలసిన పని ఆంధ్రులందరియం దున్నదని చెప్పిరి.

కవితిలక, కొండవల్లి కనకాంబగారు మాట్లాడుచూ తాము లక్ష్మణరావుగారి శిష్యురాలనియూ, వారికి తెలియని విషయం లేదనియూ వారు జీవించియున్నట్లయితే తెలుగుజాతిని తీర్చిదిద్దెడివారని చెప్పిరి.

బెజవాడ ఉయ్యూరు రాజాగారి కాలేజీ ప్రిన్సిపాలుగారైన పుట్టపర్తి శ్రీనివాసాచార్లుగారు లక్ష్మణరావుగారి చరిత్ర ఘటనలను గూర్చి లక్ష్మణరావుగారే ఆంధ్రుల చరిత్రమని ఆంధ్రులకు చరిత్రలో స్థానమిచ్చినియు చెప్పిరి.

విశ్వనాథ సత్యనారాయణగారు మాట్లాడుచు లక్ష్మణరావుగారిని తాము స్వయముగ నెరుగకపోయినను వారిని గ్రంథముల ద్వారా నెరుగుదునని చెప్పిరి. అదిగాక నామిత్రులగు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారికి వారు గురువులనియు చెప్పిరి వీరేశలింగం పంతులుగారిని లక్ష్మణరావుగారితో పోల్చిచెప్పుచూ ఒకరు గొడ్డలి పుచ్చుకొని చేదించి శుభ్రముచేయవలెనని చెప్పెడివారు, ఇంకొకరు చెడిపోయిన కొమ్మను శుభ్రపరిచి చిగిస్పింపచేసి శోభాయమానముగా చేయవలెనని చెప్పెడివారు లక్ష్మణరావుగారు రెండవరకమునకు చెందినవారని చెప్పిరి.

అయ్యంకి వెంకటరమణయ్యగారు లక్ష్మణరావుగారితో తాము చాలకాలము గడిపితిమనియూ, వారు చాలశాంతస్వభావులనియూ వారు ప్రారంభించిన విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము పునరుద్ధరించి కొనసాగించవలయునని కోరిరి. మాడభూషి వెంకటాచారిగారుకూడా మాట్లాడిరి.

గోపాలరెడ్డిగారు ముగింపు వాక్యములు చెప్పుచూ లక్ష్మణరావుగారి జీవితమును వివరముగా వ్రాయవలెననియూ, కుల ప్రాంతీయ విభేదములేకుండా అందరూ జరుపవలెననియూ చెప్పిరి చుండూరు వెంకటరెడ్డిగారు లక్ష్మణరావుగారియొక్క పట్టుదల దేశాభిమానము సన్గడించుచూ ఘాటాడిరి. పిచ్చయ్యగారి వందన సమర్పణంతో సభ ముగిసెను.

నిడదవోలులో వర్ధంతిసభ

నిడదవోలు, జూలై 14: నిన్న సాయంకాలము విజ్ఞానకళాశాలలో శ్రీ కాళీపట్నపు కొండయ్యగారి అధ్యక్షతను, ఆంధ్రప్రముఖులు కి॥ శే॥ కొమర్రాజు లక్ష్మణరావుగారి వర్ధంతి జరుపబడెను. పురజనులు చాల మంది విచ్చేసిరి. శ్రీ నిడదవోలు వెంకట్రావుగారు షేక్ మీరాగారు లక్ష్మణరావుగారిని గురించియు, వారి జీవిత విశేషములను గురించి ఉపన్యసించిరి. అధ్యక్షులు శ్రీ కాళీపట్నపు కొండయ్య, యం. యస్. సి. గారు లక్ష్మణరావుగారి రచనా శక్తిని గురించియు, వారి దేశసేవను గురించియు, వీరికి వారితోగల పరిచయమును గురించియు చెప్పిన పిమ్మట శ్రీ కసూరి సూర్యప్రకాశరావుగారి (కళాశాల ప్రిన్సిపాల్) వందనములతో సభముగిసెను.

యుద్ధానంతరం చేనేతపరిశ్రమ

నిర్మాణానుకూలంగా ప్రగడ కోటయ్యగారి ప్రకటన

అవనిగడ్డ, జూలై 12: మదరాసు ప్రభుత్వమువారు నియమించిన యుద్ధానంతర చేనేత పరిశ్రమ పునర్నిర్మాణ సంఘమును గూర్చి చెన్నరాష్ట్రి చేనేత పారిశ్రామికుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారిట్లు తెలియపర్చిరి.—

చేనేత పారిశ్రామికు లెంతోకాలం నుంచి చేస్తున్న ఆందోళనా ఫలితముగా మదరాసు ప్రభుత్వమువారు యుద్ధానంతర పరిశ్రమ పునర్నిర్మాణ సంఘమును స్థాపించుటెంతేయు ముదావహము. కాని ప్రథమము నుంచి చేనేత పారిశ్రామికులు కోరుచున్నట్లు యీ సంఘ సభ్యులు చేనేత పారిశ్రామికుల ప్రతినిధులు గాక, ప్రభుత్వ ప్రతినిధులుగా మాత్రమే కన్పడుచున్నారు. యీ సంఘనిర్మాణ విషయమై మదరాసు ప్రభుత్వమువారు యీ రాష్ట్రములోని 15 లక్షల చేనేత పారిశ్రామికులసను ఏకైక ప్రతినిధి సంస్థయగు చెన్నరాష్ట్రి చేనేత పారిశ్రామికుల సంఘమువారితో సంప్రతించకుండుట కడుశోచనీయము. చేనేత పారిశ్రామికులకు నిజమగు ప్రాతినిధ్యం లేని యీ పునర్నిర్మాణ సంఘము యొక్క నిర్ణయాలు చేనేతపారిశ్రామికుల అభివృద్ధి కెంతమాత్రము తోడ్పడజాలవని భయపడుచున్నాము. ఈ సంఘము యొక్క నిర్మాణములో ప్రతి సమావేశమునకును అవసరమైనచో అధికారేతరసభ్యుల నలుగురను ఆహ్వానించుటకు అధ్యక్షునకు అధికార మొసగబడినది. అట్టి అనధికారులు సలహాల నివ్వగలరేగాని కమిటి అంత్య నిర్ణయములతో వారి కెట్టి సంబంధమునుండజాలదు కనుక ప్రభుత్వమువారు వెంటనే పునరాలోచన గావించి, చేనేతపారిశ్రామిక ప్రజాసామాన్యులయొక్క క్షేమానికి నిరంతరము పాటుపడుచున్న చెన్నరాష్ట్రి చేనేత పారిశ్రామికుల సంఘమువారితో సంప్రతించి వారి సూచన ననుసరించి చేనేత పారిశ్రామికుల ప్రతినిధులను కమిటీ సభ్యులుగా నియమించాలని కోరుచున్నాము. ఇందుకొఱకు చేనేతపారిశ్రామిక పెద్దలు వెంటనే తగిన ఆందోళన గావించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అవనిగడ్డ: 11 వ తేదీ సాయంత్రమునకు, శ్రీ అక్కల కోటయ్యగారినాయకత్వమున బయలుదేరిన కృష్ణాజిల్లా చేనేత రక్షణ యాత్రాదళమువారు యిచ్చటికి విచ్చేసిరి. యాత్రలో పాల్గొన్నముఖ్యులు-శ్రీ పోలిన అమ్మయ్య, తిరువీధుల భావనాబుషి, ఆసురాతి లక్ష్మయ్య, అందె సుబ్బారాయుడు, ప్రగడ కోటయ్యగార్లు, చేనేత గీతములను పాడుచూ, యాత్రాదళమువారు స్థానిక చేనేతపారిశ్రామికులతో కలసి గ్రామమంతా జయజయధ్వనులతో సంకీర్తనము గావించిరి నాగాయలంకగ్రామ చేనేత పారిశ్రామిక సంఘాధ్యక్షులు కార్యదర్శి, మరికొందరు యువకులు కూడా యాత్రలో పాల్గొనిరి. చేనేతపారిశ్రామికుల పేటలోని శ్రీ రామమందిరమువద్ద సాయంత్రము 7 గంటలకు, శ్రీ తిరువీధుల సుబ్బారావుగారి అధ్యక్షతను మహాసభ అతి వైభవముగా జరిగినది. శ్రీ అక్కల కోటయ్యగారు చేనేతగీతాలను అతి మనోహరంగా పాడిరి. వారు, ఉపన్యసిస్తూ, చేనేత పరిశ్రమ పూర్వ వైభవమును, నేటిపతనావస్థను అందుకుగలకారణములను వివరిస్తూ, చేనేతపారిశ్రామికుల కర్తవ్యమును బోధించిరి. శ్రీ ఆసురాతి లక్ష్మయ్యగారు, మాట్లాడుచూ, చేనేత పారిశ్రామికులు దొంగనూలు కొట్టులో నూలు ఖరీదుచేయరాదనియు, సమష్టిగా కంట్రోలుధరలకు నూలును ఖరీదుచేయవలెననియు, అందువల్ల ప్రజాసామాన్యమునకు చౌకధరలకు మన వస్త్రాలను అందింపగలమనియు చెప్పిరి. తరువాత శ్రీ ప్రగడ కోటయ్యగారు మాట్లాడుచూ, మనం కోరుచున్న కోర్కెప్రకారం ప్రభుత్వం వారు, యుద్ధానంతర చేనేత పరిశ్రమ పునర్నిర్మాణ సంఘమును చేటికి స్థాపించినిగాని, ఆ సంఘనిర్మాణము చేనేతపారిశ్రామికులకు సంతృప్తిగాలేదనియు, అందుచే చేనేతపరిశ్రమ ప్రతినిధులు లేరనియు అట్టి సంఘము మనకు సహాయపడజాలదనియు చెప్పిరి. ఇంకా అందె సుబ్బారాయుడు, ముఖ్యులు మాట్లాడిరి. అధ్యక్షులు శ్రీ తిరువీధుల సుబ్బారావుగారు మాట్లాడుచూ, చేనేత పారిశ్రామికుల కష్టాలను వివరిస్తూ వారి కష్టాల నివారణకై సంఘాను స్థాపించుకొని, నిర్మాణయుక్తంగా ఆలజడి చేయాలని చేనేత పారిశ్రామికులను హెచ్చరించిరి.

గోరుచుట్టుపై రోకలిపోటు!

'జూలై 14 ప్రకటన: రైతులకు అన్యాయం'

బెజవాడ, జూలై 16;—నందూరి ప్రసాదరావుగారు ఇలావ్రాస్తున్నారు: "వడ్లకు బదులు బియ్యం గ్రెయిన్ పజ్జేగ్ ఆఫీసరుకు ఇవ్వడం పనికిరాదని జూలై 14 వ తేదీన ప్రభుత్వం ప్రకటించింది ఇది రైతులకు చాల అసంతృప్తిని కలిగించింది. వడ్లధరలు న్యాయంగా నిర్ణయం కాలేదని రైతు లీవరకే ఆందోళనపడుతున్నారు. దానిపై, ఇట్టిప్రకటన వెల్వడడం గోరుచుట్టుపై గోకలిపోటు. మిల్లులు కట్టేసి, బియ్యాధర హెచ్చింపుచేయడానికి పన్నగడ జరిగింది. ఇదీ అసలుసంగతి ఆంధ్రచేత మిల్లులు పూర్తిగా పనిచేస్తున్నయి గనుక రైతులు వడ్లు తెచ్చియివ్వవలెనని అనడం సబబుగాదు. కొన్నిమిల్లు కమాండీర్ చేసి, మిల్లులు వడ్లుపంపే పొరుగ్యా రైతులను వుంచుకూ వుంటేనే, రైతులు హృదయపూర్వకంగా గ్రెయిన్ పర్చేసింగ్ ఆఫీసరుకు (ధాన్యం కొనుగోలు అధికారికి) సహాయపడగలరు"

హిందూస్తానీ సంభాషణ పరీక్షా ఫలితములు

బెజవాడ, జూలై 14:— ఆంధ్రరాష్ట్రి హిందీప్రచారసంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు ఇట్లు ప్రకటించుచున్నారు.

జూలై నెలలో ఆంధ్రరాష్ట్రిమందలి వివిధకేంద్రములలో జరిగిన హిందూస్తానీ సంభాషణ పరీక్షలో ఈ క్రింది క్రమ సంఖ్యలు గలవారు ఉత్తీర్ణులైరి.

1 నుంచి 8 వరకు, 10 నుంచి 18 వరకు, 20 నుంచి 23 వరకు 26 28 32 33 35 37 38 40 42 43 44 47 48 50 51 52 54 56 నుంచి 64 వరకు, 67 69 70 72 నుంచి 79 వరకు, 82 నుంచి 86 వరకు 88 89 91 95 97 98 99 101 103 నుంచి 106 వరకు 108 110 111 113 నుంచి 117 వరకు 121 122 123 129 నుంచి 134 వరకు 136 138 143 నుంచి 146 వరకు.

వ॥ గో॥ చేనేత పారిశ్రామికుల మహాసభ

ద్వితీయ పశ్చిమగోదావరిజిల్లా చేనేత పారిశ్రామిక మహాజనసభ 24 జూలై న శ్రీ సమతు బసవమల్ల య్యగారి అధ్యక్షతను నర్సాపురం మకంపీథిలో జరుగును. చెన్నరాష్ట్రి చేనేతపారిశ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు (నిడుబ్రోలు) మహాసభను ప్రారంభించెదరు.

అధికలాభమునకు శిక్ష

బందరు జూలై 14: బందరు వర్తకుడు తటవర్తి రంగనాయకులు అనువారు నిస్సు పెట్టె 0-0-9 లకు అమ్ముటకు బదులు 0-1-0 కు అమ్మి డిఫెన్సు రూలు 87 (4) క్రింద నేరము చేసెనని రాబర్ట్సుపేట పోలీసు తెచ్చిన కేసులో బదగ సబుడివిజనల్ మేజస్ట్రేటుగారైన శ్రీ కె వి నరసింహారావుగారు నిన్న తీర్పుచెప్పుచూ, ముద్దాయి నేరస్థుడని రూ 200/- రెండువందల రూపాయల జరిమానా నివ్వవలెనని యు లేకున్న రెండునెలలు విడిచెదరు అనుభవించాలని ఆర్డరుచేసిరి.

సత్ ప్రవర్తనకు శిక్షలు

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ పనివారలపై జామీను శిక్షలు విధించిన సందర్భమున, బెజవాడ పానకాలు అనువతను జామీను బాండ్లను ఎగ్జిక్యూటు చేయుటచే విడుదలబడెననియు మిగతా ముద్దాయి ఒక్కొక్కరు స్వతంత్రరూ 1000/-యిచ్చిగాక యిట్టి మొత్తము నకే రెండు జామీన్లను యిచ్చినందున సెంట్రల్ జైలుకు పంపిరని తెలియుచున్నది.

మదనపల్లిలో జాదగాండ్ర అరెస్టు

మదనపల్లి జూలై 15: ఈ వేళ ఉదయం పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ రామానుజంగారు ఈవూళ్లో జూదం ఆడుతూ ఉన్న యింటిపై దాడి సల్పి 15 మందిని అరెస్టు చేశారు. వీరి నందఱిని స్పేషనరీ సబ్ మేజస్ట్రేటుగారు జామీనుపై విడుదల చేశారు. (స్వ. వి)

తిరుపతి దేవస్థాన కమిటీ

తిరుపతి, జూలై 15: ఈ దినము తి॥ తి॥ దేవస్థాన కమిటీ సమావేశము అధ్యక్షులు రా॥ బి॥ వారణాసి రఘునాథరెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగెను. దేవస్థాన కమిటనరు సలహా నవధరించి తిరుపతిలో ఆగస్టు మొదటి తేదీనుండి అనాథ హిందూ బాల బాలికల శరణాలయమును రక్షించుటకు తీర్మానించడమైనది ఈ సంవత్సరం నుండి 7 సం॥ గల బాలబాలికలను చేర్చుటకు తీర్మానించడమైనది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

కలకత్తా, జూలై 16: శ్రీమతి విజయలక్ష్మి పండిట్ రాత్రి కలకత్తా వచ్చింది. ఈమె రెండు వారాలు ఈ రాష్ట్రంలో పర్యటించి బొంబాయి వెళ్లుకుందని తెలుస్తున్నది.

జెనరలు ఆకిన్‌లెక్

కలకత్తా, జూలై 16: భారత సర్వసైన్యాధిపతి సర్ క్లాడ్ ఆకిన్‌లెక్ నేడు సింధ్ పత్రికా ప్రతినిధులను కలుసుకొని ఇష్టాగోష్టిగా అనేక విషయములను చర్చించినారు.

డిప్యూటీ స్పీకర్ సిపాహీ మలానీ కన్యపై ఆంక్ష

కరాచీ, జూలై 16: ఆగస్టు 15 లోగా కరాచీ హైదరాబాద్ మధ్యనుండు వదలి వెళ్లిపోవలసిందని సింధు అసెంబ్లీ (కాంగ్రెసు) డిప్యూటీ స్పీకర్ సిపాహీ మలానీ కన్యకు నేడు నోటీసు జారీ అయింది.

కలకత్తా, జూలై 16: బెంగాల్ చరఖా సంఘ కార్యదర్శి అనంతప్రసాద్ చౌదరిగారిని నేడు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది వీరికొరకై చాలకోణాలుగా పోలీసులు వెతుకుతూ వుండినారట.

'కల్పక' బట్టల సబ్బు

బట్టలఖర్చులయొక్కయు యింటిఖర్చుల ఆంచనాయొక్కయు సమస్యను 'కల్పక'సబ్బు పరిష్కరించును.

ఈ సబ్బునుకొని డబ్బు ఆదా చేసుకొనండి.

ఇప్పటినుండే 'కల్పక' గుడ్డలసబ్బు వాడకమును అలవరచుకొనండి.

KALPAKA OIL MILLS, LTD.,

Edacochi P. O. (Cochin)

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్ : 4241

Grams : "UNIGEN"

పోస్టుబాక్సు : 1207.



ఫ్లింట్ (ఇసుక)
గార్నెట్
ఎమెరీ
అజాక్స్ నెట్ పేపర్
గుడ్డ
డిస్కులు
రోల్సు
బెల్టులు
పేపులు
వగైరా, వగైరా.

తెంపులేని బారు చుట్టలలో సిల్వ చేయబడినవి. కోరినప్పుడు ఏ సైజుకైనా తెగగొట్టబడును.

మొత్తమీద ప్రతి పరిశ్రమకూ నునుపుచేసే సాధనాలు కావాలి—ముఖ్యంగా తోలుపరిశ్రమకు అవసరం. తోలును, తోలుసామానులను కొయ్యడానికి, మెరుగుచెయ్యడానికి, మెరుగు పెట్టడానికి అజాక్సువారి మెరుగు సాధనాలకు సాటి అయినవి మరి లేవు.—అజాక్సువారి శ్రేష్ఠమయిన పూత మెరుగు సాధనాలు ఇండియాలోని అన్నిపరిశ్రమలలోను ఎన్నికగన్నవి.

అజాక్స్

ప్రొడక్ట్స్ లిమిటెడ్.

106, ఆర్మీనియన్ వీధి,

మద్రాసు.

మేనేజింగు యేజంట్లు:

మురుగప్ప అండ్ సన్సు.

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:

మార్షల్ సన్స్ అండ్ కో. (ఇండియా) లిమిటెడ్.

పోస్టు బాక్సు నం. 141 : : మద్రాసు

A. S.—K. 11

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.